RNI NO. TELTEL/2022/83470 ● manasakshi.in

# మనసాక్షి
మీకోసం

తెలుగు దినపత్రిక
ఎడిటర్: మల్లె నాగిరెడ్డి



## భారీ నష్టాలతో ముగిసిన స్టాక్ మార్కెట్లు

పశ్చిమాసియాలో మళ్లీ ఉద్రిక్తతలు

క్రూడాయిల్ బ్యారెల్ ధర 103 డాలర్లకు చేరిక



## పశ్చిమాసియాలో మళ్లీ యుద్ధమేఘాలు

నల్గొండ హైదరాబాద్ సంపుటి : 4. సంచిక :207 మంగళవారం 14 ఏప్రిల్ 2026 పేజీలు 8 వెల: రూ. 1.00 epaper.manasakshi.in



## గ్యాస్ సిలిండర్ల అక్రమ నిల్వలపై దాడులు

రూ 1.50 కోట్ల విలువైన డొమెస్టిక్ సిలిండర్ల స్వాధీనం.

గత నెల రోజుల్లో 2,089 కేసులు నమోదు.

పౌరసరఫరాల శాఖ నిరంతర నిఘా

## భూ పరిపాలనకు కొత్త దిక్సూచి భూభారతి

చరిత్రాత్మక చట్టానికి నేటితో ఏడాది పూర్తి

ఏడాదిలో 5కోట్లకు పైగా భూభారతి పోర్టల్ సందర్శన 70 లక్షల మంది పోర్టల్ ద్వారా లాగిన్

3.80లక్షలమందికిపాస్‌బుక్ లజారీ జారీ పాతసర్వే పద్ధతులకు స్వస్తి- రోవర్లతో సర్వే ప్రతి సర్వే నెంబర్‌కు భూధార్






మహిళా రిజర్వేషన్ బిల్లు ఆమోదం కోసమే పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు నిర్వహిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. డీలిమిటేషన్ అనేది రాజకీయ పార్టీలకో, ప్రభుత్వానికో సంబంధించిన అంశం కాదని స్పష్టం చేసిన సీఎం రేవంత్, దీనిని మహిళా రిజర్వేషన్లతో కలిపి చూపించడం సరైంది కాదన్నారు.

# మహిళా రిజర్వేషన్లతో పునర్విభజన లింక్

- ఇందులో బిజెపి రాజకీయ కుట్ర దాగి ఉంది
- పునర్విభజనను రాజకీయ పావుగా వాడుకుంటున్న మోడీ
- జనాభా లెక్కల అనంతరం మహిళా బిల్లు అని చెప్పారు
- ఆ మేరకే గతంలో బిల్లు పెట్టి..ఇప్పుడీ హడావిడి ఎందుకు?
- పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలపై అనుమానాలు ఉన్నాయి
- 2011 జనాభా లెక్కల ప్రకారం మహిళా రిజర్వేషన్లు అమలు చేయాలి
- జనాభా లెక్కల తరవాత నియోజకవర్గాల పునర్విభజనపై చర్చించాలి
- దక్షిణాదిని దెబ్బతీసే కుట్రలో భాగంగానే ఉత్తరాది సీట్ల పెంపు
- 50శాతం సీట్ల పెంపు ఏ ప్రాతిపదకనో ఎందుకు చెప్పడం లేదు
- మీడియా సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి ఆగ్రహం

-2లో

ఐటి ఉద్యోగుల భద్రతపై ప్రత్యేక దృష్టి ఆదివాసీ, గిరిజనుల సమగ్ర అభివృద్ధికి కృషి సమస్యల పరిష్కారం పై ప్రత్యేక దృష్టి సీఎం రేవంత్ రెడ్డి స్పష్టీకరణ

మహిళలంటే బిజెపికి చిన్నచూపు 15మంది బిజెపి అధ్యక్షులు మారినా.. మహిళలకు చోటేది ముఖ్య పదవుల్లో కూడా మహిళలకు చోటివ్వని బిజెపి కాంగ్రెస్‌లో ఇందిర, సోనియాలు అధ్యక్షులుగా పనిచేశారు బండి సంజయ్ విమర్శలు మాని నిజాలు తెలుసుకోవాలి మీడియా సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి చురకలు



## మహిళా రిజర్వేషన్లపై రేవంత్‌కు అవగాహన లేదు

పార్లమెంట్ చర్చలో ఎంపిలు ఎవరైనా మాట్లాడవచ్చు

రేవంత్ ఎక్స్ పోస్ట్‌పై కిషన్ రెడ్డి అభ్యంతరం

హైదరాబాద్:మహిళా రిజర్వేషన్లపైన సీఎం రేవంత్ రెడ్డి అవగాహన లోపంతో మాట్లాడుతున్నారని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. 15, 16, 17 తేదీల్లో పార్లమెంట్‌లో జరిగే చర్చలో అందరు ఎంపీలు మాట్లాడవచ్చని వెల్లడించారు. మహిళలకు చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పించాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ నిర్ణయం తీసుకున్నారని వివరించారు. మహిళా రిజర్వేషన్లపై రాజకీయాలు చేయొద్దని కాంగ్రెస్‌ని కోరారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీకి మహిళా రిజర్వేషన్లు, డీలిమిటేషన్‌పై సీఎం రేవంత్‌రెడ్డి చేసిన ఎక్స్ పోస్టుపై కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి స్పందించారు. దశాబ్దాలుగా కాంగ్రెస్ పరిపాలన చేసిందని.. అంబేద్కర్ చెప్పిన మహిళల రిజర్వేషన్ల గురించి ఎందుకు పట్టించుకో లేదని కిషన్‌రెడ్డి ప్రశ్నించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మహిళలకు రిజర్వేషన్లు తీసుకువస్తుంటే కోడి గుడ్డు మీద ఈకలు పీకే ప్రయత్నం కాంగ్రెస్ నేతలు చేస్తున్నారని ఎద్దేవా చేశారు. 70 కోట్ల మంది మహిళల గౌరవాన్ని పెంచాలని..

వారికి హక్కులు కల్పించాలని రిజర్వేషన్లు తీసుకువస్తున్నామని చెప్పారు. తాము దక్షిణాదిలోనే ఉన్నామని.. ఎవరికీ అన్యాయం జరగకుండా మోదీ ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని వెల్లడించారు. మహిళలకు రిజర్వేషన్లు కల్పించాలంటే డీలిమిటేషన్ చేయాల్సిందేనని కిషన్‌రెడ్డి స్పష్టం చేశారు. రాహుల్ గాంధీ, కాంగ్రెస్ నేతలు మహిళా రిజర్వేషన్లకు సహకరించాలని కోరారు.




## డేటా వినియోగంపై బాబు ప్రత్యేక దృష్టి

డేటా డ్రివెన్ డిసిషన్ మేకింగ్‌పై ఉన్నతస్థాయి సమీక్ష

అమరావతి: ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన సచివాలయంలో రియల్ టైమ్ గవర్నెన్స్ (సమావేశం జరిగింది. వెలగపూడి సచివాలయంలోని ఆర్‌టిజిఎస్ కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించిన ఈ సమావేశంలో డేటా డ్రివెన్ డిసిషన్ మేకింగ్‌పై ఉన్నతస్థాయి చర్చ జరిగింది. పాలనలో డేటా వినియోగంపై ప్రత్యేక దృష్టి సారించిన సీఎం, రియల్ టైమ్ గవర్నెన్స్ వ్యవస్థ పనితీరును సమీక్షించారు. ముఖ్య శాఖల కార్యదర్శులతో పాటు ÷నాన్స్, ఎ÷-లానింగ్, వెల్ఫేర్ శాఖల అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా డేటా లేక్ నిర్మాణం, టెక్నాలజీ వినియోగం, డేటా అనలిటిక్స్ ద్వారా నిర్ణయాలు తీసుకునే విధానాలపై చర్చించారు. పాలనలో టెక్నాలజీ వినియోగాన్ని మరింత పెంచాల్సిన అవసరం ఉందని సీఎం అభిప్రాయపడ్డారు. వివిధ సంస్థల ప్రతినిధులతో పాటు డిజిటల్ కార్పొరేషన్, ట్రికోర్, వాసర్ ల్యాబ్స్ ప్రతినిధులు కూడా సమావేశంలో హాజరయ్యారు. అన్న క్యాంటీన్ ట్రస్ట్, గ్రామ-వార్డు సచివాలయాల అధికారులు కూడా పాల్గొన్నారు. డేటా అనలిటిక్స్ ఆధారంగా నిర్ణయాలు తీసుకునే దిశగా చర్యలు చేపట్టాలని సీఎం అధికారులకు సూచించారు. అలాగే సంబంధిత అన్ని శాఖలు పరస్పరం సమన్వయంతో పని చేయాలని సీఎం చంద్రబాబు దిశానిర్దేశం చేశారు.

## హోర్ముజ్‌పై ట్రంప్ వ్యాఖ్యలు



దిగ్బంధిస్తే తీవ్ర పరిణామాలు

ఘాటుగా హెచ్చరికలుచేసిన ఇరాన్

టెహ్రాన్:హోర్ముజ్‌ను దిగ్బంధిస్తామన్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్చరిక లపై ఇరాన్ మరోసారి ఘాటుగా స్పందించింది. హోర్ముజ్ ఇప్పటికీ తమ నియంత్రణలోనే ఉందని పేర్కొంది. శత్రువులు ఏ చిన్న పొరపాటు చేసినా ప్రమాదం తప్పదని హెచ్చరించింది. అంతకుముందు ఇరాన్ సైనిక దళం (ఐఆర్‌జీసీ) కూడా ట్రంప్‌కు గట్టి వార్నింగ్ ఇచ్చిన విషయం తెలిసిందే. హోర్ముజ్ వైపు వచ్చే యుద్ధ నౌకలపై దాడి చేస్తామని హెచ్చరించింది. పౌర నౌకల రాకపోకలకు మాత్రం ఎలాంటి ఇబ్బందీ ఉండదని భరోసా ఇచ్చింది. యుద్ధ నౌకలు వస్తే మాత్రం కాల్పుల విరమణను ఉల్లంఘించినట్టేనని స్పష్టం చేసింది. ఇక యూఎస్‌తో చర్చలు విఫలం కావడంపై ఇరాన్ మంత్రి అరాగ్చీ ఎక్స్ వేదికగా కీలక వ్యాఖ్యలు చేశారు. 47 ఏళ్ల తరువాత జరిగిన అత్యున్నత స్థాయి చర్చలకు తాము సదుద్దేశంతో వెళ్లామని చెప్పారు. ఒప్పందం అంగుళం దూరంలో ఉండగా యూఎస్ తన లక్ష్యాలను, ఉద్దేశాలను మార్చుకుందని ఆరోపించారు. మునుపటి అనుభవాల నుంచి ఎలాంటి గుణపాఠాలను అమెరికా నేర్చుకోలేదని అన్నారు. మంచి భావాలుంటే చివరకు మంచే జరుగుతుందని అన్నారు.

## శవరాజకీయాలుల్లో జగన్ దిట్ట

తండ్రి చనిపోతే సీఎంకోసం పైరవీలు

మంత్రి అచ్చెన్నాయుడు విమర్శలు



అమరావతి: శవరాజకీయలు నెరపడంలో జగన్ దిట్ట అని, వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై ఏపీ వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు సంచలన వ్యాఖ్యలు చేశారు. దివంగత మాజీ సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి, జగన్ తన తండ్రి శవం పక్కన ఉండగానే ముఖ్యమంత్రి కుర్చీ కోసం సంతకాలు సేకరించిన ఘనుడని సెటైర్లు గుప్పించారు. ఆయన శవ రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. సోమవారం మంగళగిరిలోని టీడీపీ కార్యాలయంలో అచ్చెన్నాయుడు మీడియాతో మాట్లాడారు. జగన్ రెడ్డి చరిత్ర ఈ రాష్ట్రానికి వెన్నతో పెట్టిన విద్య అని ఎద్దేవా చేశారు. ఆనాడు జగన్‌కు ఉన్న అధికార దాహం చూసే, ప్రజలు గత ఎన్నికల్లో 11 సీట్లు ఇచ్చి వైసీపీ అడ్రస్ గల్లంతు చేశారని అచ్చెన్నాయుడు విమర్శించారు. జనం ఆయనను ఛీత్కరించుకున్నా.. ఇంకా సిగ్గులేకుండా అమరావతిపై అబద్దాలు, మావిగన్ అంటూ డైవర్షన్ పాలిటిక్స్ చేస్తారా..? అని ధ్వజమెత్తారు. అమరావతిని అక్షయపాత్రగా మార్చి తమ ప్రభుత్వం అభివృద్ధి చేస్తుంటే.. జగన్ అండ్ కో అవినీతికి అది కామధేనువులా కనిపించడం మీ దిగజారుడు తనానికి నిదర్శనమని విమర్శించారు. ప్రజలు పెట్టిన వాత ఇంకా పచ్చిగానే ఉందని, అది మర్చిపోయి మాట్లాడితే మళ్లీ అదే గతి పడుతుందని అచ్చెన్నాయుడు హెచ్చరించారు.

# భూ పరిపాలనకు కొత్త దిక్సూచి భూభారతి



హైదరాబాద్,ఏప్రిల్13(ఆర్ఎన్ఎ): ఆనాటి బిఆర్ఎస్ ప్రభుత్వంలో కుప్పకూలిన రెవెన్యూ వ్యవస్థను గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో పునర్నిర్మిస్తున్నామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. భూహక్కుల పరిరక్షణ, పారదర్శకత, అవినీతి
రహిత సేవలు సామాన్యుడికి సులభంగా అందేలా గత ఏడాది రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన భూభారతి చట్టం తెలంగాణ చరిత్రలో కీలక సంస్కరణగా నిలుస్తోందన్నారు. ఈనెల 14వ తేదీతో భూభారతి చట్టం అమలులోకి వచ్చి ఏడాది పూర్తవుతున్న సందర్భంగా సోమవారం నాడు సచివాలయంలోని తన కార్యాలయంలో మంత్రి గారు అధికారులతో భూభారతి చట్టంపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇది కేవలం ఒక చట్టానికి ఏడాది పూర్తైన సందర్భం మాత్రమే కాదని, తెలంగాణ రాష్ట్రంలో భూహక్కుల రక్షణకు ప్రారంభమైన కొత్త శకానికి నాందిపలికిన రోజని వ్యాఖ్యానించారు. భూభారతి చట్టానికి ముందు ఆ తర్వాత ఉన్న పరిస్థితులపై అధికారులతో చర్చించారు. ఈ చట్టం తీసుకువచ్చే నాటికి ధరణి పోర్టల్ వల్ల తెలంగాణ ప్రజానీకం ఎదుర్కొన్న పరిస్థితులను ఈ సందర్భంగా మంత్రిగారు గుర్తు చేశారు. 'నాటి పరిస్థితిని పూర్తిగా మార్చాలన్న సంకల్పంతో పారదర్శకత, బాధ్యతాయుత, వేగం అనే మూడు ప్రధాన సూత్రాలతో రెవెన్యూ వ్యవస్థను ప్రజలకు చేరువచేస్తున్నాం. ఈ క్రమంలోనే చారిత్రాత్మకమైన భూభారతి చట్టాన్ని తీసుకువచ్చాం. ఈ చట్టం రాష్ట్రంలోని భూ పరిపాలనను పారదర్శకంగా సులభంగా మార్చింది. బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో సరైన విధివిధానాలు లేకుండా తీసుకొచ్చిన 2020 ఆర్వోఆర్ చట్టం, ధరణి పోర్టల్ వల్ల లక్షలాది మంది ప్రజలు తమ భూముల హక్కుల విషయంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. భూమి తమదే అయినప్పటికీ హక్కులను నిరూపించుకునేందుకు అధికారుల, కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఉండేది.

ఆనాటి పరిస్థితులను చూసి అధికారంలోకి వచ్చిన వెంటనే ధరణి పోర్టల్‌ను బంగాళాఖాతంలో కలుపుతామని ఇచ్చిన మాటను నిలబెట్టుకొని గత ఏడాది ఏప్రిల్ 14న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి రోజున గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిగారి చేతుల మీదుగా భూభారతి పోర్టల్‌ను ఆవిష్కరించుకున్నాం.

తెలంగాణ రైతాంగానికి భూ భద్రత కల్పించడంలో భూభారతి ఒక బలమైన ఆయుధంగా మారింది. భూ వివాదాలకు చరమగీతం పాడుతూ, సామాన్యుడికి రెవెన్యూ కార్యాలయాల చుట్టూ తిరిగే తిప్పలు తగ్గించడంలో ఈ ఏడాది కాలం ఒక గొప్ప ముందడుగుగా నిలిచింది. ఈ 12 నెలల కాలంలో భూభారతి పోర్టల్ పాత చిక్కుముడులను విప్పడంలో కీలక పాత్ర పోషించింది. ఈ పోర్టల్ ప్రారంభించిన ఏడాదిలోపే 5.20 కోట్లకు పైగా ప్రజలు ఈ పోర్టల్‌ను సందర్శించారు. సుమారు 67 లక్షల మంది పోర్టల్ ద్వారా లాగిన్ అయ్యారు. ప్రజల కోసం రెవెన్యూ శాఖ లో గణనీయమైన మార్పులు తెస్తున్నాం. రైతులకు పారదర్శకంగా సులభతరమైన సేవలు అందించడానికి రెవెన్యూ, సర్వే, స్టాంప్స్ / రిజిస్ట్రేషన్ విభాగాలను ఒకే గొడుగు కిందకు తీసుకువచ్చి కేంద్ర ప్రభుత్వం సంస్థ ఎన్.ఐ.సి.తో కలిసి రూపొందించిన ఇంటిగ్రేటెడ్ భూభారతి పోర్టల్‌ను ఈనెల 2వ తేదీ నుంచి ఐదు జిల్లాల్లోని ఐదు మండలాల్లో? ప్రయోగాత్మకంగా ప్రారంభించడం జరిగింది. ఇక్కడ ఎదురయ్యే మంచి చెడులను పరిగణనలోకి తీసుకొని అవసరమైన మార్పులు చేర్పులు చేసి వచ్చే నెలలో జిల్లాకు ఒక మండలంలో ప్రారంభిస్తాం.ఈ ఐదు మండలాల్లో కూడా ప్రతి సర్వే నెంబరుకు భూధార్ నెంబర్‌ను కేటాయిస్తాం. రాష్ట్రంలో భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం చూపాలన్న సంకల్పంతో మా ప్రభుత్వం పనిచేస్తోంది. రాష్ట్రంలో నిజాం కాలం నుంచి 378 గ్రామాలను నక్షాలు లేవు. ఇందులో ఐదు గ్రామాలలో రీ సర్వే పూర్తి చేసి భూధార్ నెంబర్ కేటాయించాం.మిగిలిన 373 గ్రామాల్లో రోవర్స్ వంటి ఆధునిక సర్వే సాంకేతికతను ఉపయోగించి రీసర్వే పనులు కొనసాగిస్తున్నాం. ÷ుల్లాకు 70 రెవెన్యూ గ్రామాలను గుర్తించి సర్వే చేపట్టబోతున్నాం. సర్వే అనంతరం హద్దులను గుర్తించి భూధార్ నెంబర్ ఇస్తాం. ఈ విధంగా రాష్ట్ర వ్యాప్తంగా దశల వారీగా సర్వే నిర్వహించాలని నిర్ణయించాం.
తెలంగాణ ప్రాంతంలో 1948 నాటికి సుమారు 40 లక్షల సర్వేనెంబర్లు వినియోగంలో ఉండగా అప్పటి నుంచి ఇప్పటివరకు ఈ 77 సంవత్సరాలలో 2కోట్ల 29 లక్షలకు చేరాయి. వీటన్నింటికీ భూధార్ నెంబర్ ఇవ్వడానికి ప్రణాళికలు తయారుచేస్తున్నాం. భూ సర్వేకు అవసరమైన సిబ్బందిని సమకూర్చుకోవడం జరిగింది. శిక్షణ ఇచ్చి 5,520 మంది లైసెన్స్‌డ్ సర్వేయర్లకు లైసెన్స్‌లు జారీ చేశాం. భూవిస్తీర్ణాన్ని బట్టి ప్రతి మండలానికి 4 నుంచి 6గురు సర్వేయర్లను నియమించాం. రాష్ట్రంలోని 10,984 రెవెన్యూ గ్రామాలను క్లస్టర్లుగా విభజించి జీపీవోలను నియమించడం జరిగింది. గొలుసులు, కర్రలు, క్రాస్ స్టాఫ్, మెజరింగ్ టేప్ వంటి పాత సర్వే పరికరాలకు స్వస్తి చెప్పి అత్యాధునిక యంత్రాలు, సాంకేతిక పరిజ్ఞానం వీలైనంత వరకు వినియోగించుకుంటున్నాం. ఇప్పటికే 411 రోవర్లను కొనుగోలు చేశాం. త్వరలో మరో 400 కొనుగోలు చేయబోతున్నాం. భూ భారతి పోర్టల్ ప్రారంభించిన గత ఏడాది ఏప్రిల్ 14 నుంచి ఇప్పటి వరకు 3.80 లక్షల పాస్ బుక్ లు జారీచేశాం.'అని వివరించారు

# భారీ నష్టాలతో ముగిసిన స్టాక్ మార్కెట్లు



న్యూఢిల్లీ: పశ్చిమాసియాలో మళ్లీ ఉద్రిక్తతలు మొదలు కావడంతో ముడి చమురు ధరలు భగ్గుమన్నాయి. బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర 103 డాలర్లకు చేరుకుంది. హోర్ముజ్‌ను దిగ్బంధిస్తామని ట్రంప్ ప్రకటించడం మరింత ఆందోళన కలిగిస్తోంది. ఈ నేపథ్యంలో అంతర్జాతీయ మార్కెట్లు డీలాపడ్డాయి. మరోవైపు డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి మరింత పతనమైంది. ఇన్ని వ్యతిరేకతల నేపథ్యంలో సోమవారం సూచీలు నష్టాలతో ప్రారంభమయ్యాయి. నష్టాలతోనే రోజును ముగించాయి. గత సెషన్ ముగింపు (76,794)తో పోల్చుకుంటే సోమవారం ఉదయం దాదాపు 1600 పాయింట్ల నష్టంతో మొదలైన సెన్సెక్స్ రోజంతా నష్టాల్లోనే కదలాడింది. అయితే ఉదయం భారీ నష్టాలను చవి చూసిన సూచీలు మధ్యాహ్నం తర్వాత కాస్త కోలుకున్నాయి. చివరకు సెన్సెక్స్ 702 పాయింట్ల నష్టంతో 76,847 వద్ద రోజును ముగించింది. మరో వైపు నిఫ్టీ కూడా సెన్సెక్స్ బాటలోనే కదలాడింది. చివరకు 207 పాయింట్ల నష్టంతో 23,842 వద్ద స్థిరపడింది. సెన్సెక్స్, నిఫ్టీలో జేఎస్‌డబ్ల్యూ ఎనర్జీ, ఎమ్‌సీఎక్స్ ఇండియా, వోల్టాస్, సోలార్ ఇండస్ట్రీస్, అదానీ పవర్ మొదలైన షేర్లు లాభాలు ఆర్జించాయి. ఐచర్ మోటార్స్, చోలా ఇన్వెస్ట్‌మెంట్, మారుతీ సుజుకీ, నిప్పాన్, ఏపీఎల్ ఆపోలో మొదలైన షేర్లు నష్టాలు మూటగట్టుకున్నాయి. బ్యాంక్ నిఫ్టీ 307 పాయింట్లు నష్టపోయింది. నిఫ్టీ మిడ్ క్యాప్ ఇండెక్స్ 330
పాయింట్లు కోల్పోయింది. డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి మారకం విలువ 93.38గా ఉంది.

# గ్యాస్ సిలిండర్ల అక్రమ నిల్వలపై దాడులు



హైదరాబాద్: గ్యాస్ సరఫరాలో గృహ వినియోగదారులకి ఎటువంటి ఇబ్బంది రాకుండా రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ నిరంతరం మానిటరింగ్ చేస్తున్నది. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర పౌర సరఫరాలు, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు గ్యాస్ సిలిండర్ల ను అక్రమ నిల్వ, పక్కదారి పట్టించే వారిపై అధికారులు నిఘా ఉంచి, ఆకస్మిక తనిఖీలు చేస్తున్నారు. డొమెస్టిక్ సిలిండర్ల సరఫరా పక్రియ నిబంధనల ప్రకారం సకాలంలో జరిగేందుకు బుకింగ్స్ / డెలివరీలను కమాండ్ కంట్రోల్ ద్వారా ఆయా ఏజెన్సీ లతో రోజువారీగా చెక్ చేస్తున్నారు. గత నెల రోజులుగా నిర్వహించిన దాడుల్లో అక్రమంగా తరలిస్తున్న, నిల్వ ఉంచిన 5,079 డొమెస్టిక్ సిలిండర్లు, మరో 70 చిన్న సిలిండర్లను విజిలెన్స్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. వీటి విలువ రూ 1 కోటి 50 లక్షలు ఉన్నది. ఈ సందర్భంగా 2,089 కేసులు నమోదు చేశారు. వీరిపై చట్ట ప్రకారం చర్యలు చేపట్టారు. గ్యాస్ సిలిండర్ల అక్రమ నిల్వ, తరలింపు, డెలివరీ లో జాప్యంపై రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నెంబర్:1967 కు ఫిర్యాదు చేయాలని ప్రభుత్వం సూచించింది.

# మహిళా రిజర్వేషన్లతో పునర్విభజన లింక్



హైదరాబాద్: మహిళారిజర్వేషన్లు, పునర్విభజనను కలపడంతో రాజకీయ కుట్ర ఉందని సిఎం రేవంత్ రెడ్డి ఆరోపించారు.2026 జనాభా లెక్కల ప్రకారంమహిళారిజర్వేషన్లబిల్లు తీసుకువస్తే కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు ఇవ్వడంతో పాటు కట్టుబడి ఉంటామని ప్రకటించిన విషయాన్ని గుర్తు చేశారు. మహిళాలరాజకీయసాధికారితకు కాంగ్రెస్ మొదటి నుంచి కట్టుబడి ఉంది..నియోజకవర్గాల పునర్వభజనను ప్రధాని మోదీ రాజకీయ పావుగా ప్రమాదకరంగా వాడుకుంటున్నాడని ఆరోపించారు. డీలిమిటేషన్, మహిళా రిజర్వేషన్ల అంశాలపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. మహిళా రిజర్వేషన్ బిల్లు ఆమోదం కోసమే పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు నిర్వహిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. డీలిమిటేషన్ అనేది రాజకీయ పార్టీలకో, ప్రభుత్వానికో సంబంధించిన అంశం కాదని స్పష్టం చేసిన సీఎం రేవంత్, దీనిని మహిళా రిజర్వేషన్లతో కలిపి చూపించడం సరైంది కాదన్నారు. అయితే కేంద్ర ప్రభుత్వం ఈ రెండు అంశాలను కలిపి వ్యూహాత్మకంగా ముందుకు సాగుతోందని విమర్శించారు. సోమవారం సాయంత్రం సచివాలయంలో ఆయన మత్రులు, ఎంపిలు, ఇతర నాయకులతో కలసి మీడియా సమావేశంలో మాట్లాడారు. మహిళా రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా దుష్ప్రచారం జరుగుతోందని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. మహిళలకు ఓటుహక్కు, రాజకీయ రిజర్వేషన్లు కల్పించడంలో కాంగ్రెస్ పార్టీ కీలక పాత్ర పోషించిందని ఆయన గుర్తు చేశారు. కాంగ్రెస్ హయాంలోనే మహిళలు ముఖ్యమైన పదవులు చేపట్టిన విషయాన్ని కూడా ఆయన ప్రస్తావించారు. మహిళా రిజర్వేషన్లు, డీలిమిటేషన్ రెండూ వేర్వేరు అంశాలని స్పష్టం చేసిన రేవంత్ రెడ్డి, వీటిని కలిపి బీజేపీ రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగిస్తోందని విమర్శించారు. ముఖ్యంగా 2011 జనాభా లెక్కల ఆధారంగా ఈ రెండు అంశాలను అనుసంధానించడం వెనుక రాజకీయ కుట్ర, వివక్ష ఉన్నాయని అన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లుకు తమ పూర్తి మద్దతు ఉందని ప్రకటించిన సీఎం రేవంత్, ప్రస్తుతం ఉన్న పార్లమెంట్ సీట్ల ఆధారంగానే ఈ బిల్లును అమలు చేయాలని కేంద్రాన్ని కోరారు. 2024 సార్వత్రిక ఎన్నికల సమయంలోనే ఈ బిల్లును అమలు చేసి ఉంటే, మరింత మంది మహిళలు పార్లమెంట్‌కు ఎన్నికయ్యేవారని రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు.రాజ్యాంగంలోనే పురుషులతో పాటు మహిళలకు ఓటు హక్కు ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. అప్పటికిప్రపంచంలోని చాలా దేశాల్లో మహిళలకు ఓటు హక్కు లేదు.. పురుషులతో పాటు మహిళలకు సమాన అవకాశాలు కల్పించింది కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని అన్నారు. దేశ ప్రధానిగా, రాష్ట్రపతిగా, లోక్ సభస్పీకర్ గా, ముఖ్యమంత్రులుగా, గవర్నర్లుగా చాలా రాజ్యాంగబద్ధమైన పదవుల్లో మహిళలకు కాంగ్రెస్ అవకాశం కల్పించిందని గుర్తు చేశారు. మహిళలనాయకత్వంలోపనిచేసిన పార్టీ కాంగ్రెస్.. రాజీవ్ గాంధీ స్థానిక సంస్థల్లోమహిళలకురిజర్వేషన్లుతీసుకువచ్చారు.. సోనియా గాంధీ నాయకత్వంలో చట్టసభల్లో మహిళా రిజర్వేషన్ బిల్లు తీసుకువచ్చారు.. అప్పుడు రాజ్యసభలో ఆమోదించారు..బీజేపీ సహకరించకపోవడం వల్లనే లోక్ సభలోమహిళారిజర్వేషన్ బిల్లు ఆమోదం పొందలేదన్నారు. ఇంతకాలం ప్రధాని మోదీ ఈ బిల్లును పట్టించుకోలేదు. 2023 లో మహిళారిజర్వేషన్ బిల్లుకు కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతుఇచ్చింది.. 2026 జనాభాలెక్కల తర్వాతగెజిట్ ఆధారంగా మహిళారిజర్వేషన్లు అమలు చేస్తామని చట్టం చేశారు... 2026జనభా లెక్కలు పూర్తి చేసి అమలు చేయకుండా 2011జనాభాలెక్కల ఆధారంగా చట్టం ముందుకు తెస్తున్నారు.. 2026జనాభా లెక్కలప్రకారం నిబంధనను సవరించుకుంటే 2029 లోక్ సభతో పాటు వివిధ రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో మహిళా రిజర్వేషన్లు అమలుచేయొచ్చన్నారు. ఇకపోతే 2011 జనాభా లెక్కల ప్రకారం డీలిమిటేషన్ చేయాలని ఎన్డీయే చూస్తోందన్నారు. కానీ, 2026 జనాభా లెక్కల ప్రకారం డీలిమిటేషన్, మహిళా రిజర్వేషన్లు అమలు చేయాలన్నది కాంగ్రెస్ డిమాండ్ అని చెప్పారు. ఈ రెండింటినీ కలపడం, పాత జనాభా లెక్కల ప్రకారం వెళ్లడంలో కుట్ర ఉందని ఆక్షేపించారు. 33శాతం మహిళా రిజర్వేషన్లకు కాంగ్రెస్ సంపూర్ణ మద్దతు ఇస్తుందన్నారు. ఈ రిజర్వేషన్లను ఆర్నెల్లలోనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. డీలిమిటేషన్ పక్రియ చాలా ప్రమాదకర దిశలో వెళ్తోంది. చిన్న రాష్ట్రాలు, దక్షిణాదికి అన్యాయం జరిగేలా మోదీ కుట్ర చేస్తున్నారు. కుటుంబ నియంత్రణను దక్షిణాది రాష్ట్రాలు సమర్థంగా అమలు చేశాయి. ఉత్తరాదిలో అది సరిగ్గా అమలు కాకపోవడం వల్లే జనాభా విపరీతంగా పెరిగింది. జనాభా ప్రాతిపదికన సీట్ల పెంపు వద్దని దక్షిణాది రాష్ట్రాలు గట్టిగా చెప్పాయి. దక్షిణాది రాష్ట్రాల వ్యతిరేకత వల్ల మోదీ కొత్త ప్రతిపాదన తీసుకొచ్చారు. ప్రతి రాష్ట్రంలో 50శాతం సీట్లు పెంచుతామని చెబుతున్నారు. ఇలా చేస్తే.. యూపీ, బిహార్, మధ్యప్రదేశ్, రాజస్థాన్‌లలో సీట్లు బాగా పెరగనున్నాయి. ఉత్తరాది, దక్షిణాది రాష్ట్రాల మధ్య లోక్‌సభ సీట్లలో అంతరం భారీగా పెరుగుతుందన్నారు. సీట్ల పెంపు తర్వాత దక్షిణాదిలో 195 లోక్‌సభ స్థానాలు అవుతాయి. ఉత్తరాదిలో సీట్లు 620కి పెరుగుతాయి. ఉత్తర, దక్షిణాది మధ్య ప్రస్తుతం ఉన్న 210 సీట్ల అంతరం 412కి పెరుగుతుంది. ఎన్డీయే ప్రభుత్వంలో దక్షిణాది రాష్ట్రాలకు ఏమాత్రం ప్రాధాన్యం దక్కడం లేదు. కేంద్రంలోని కీలక శాఖలు ఏవీ దక్షిణాది రాష్ట్రాలకు ఇవ్వడం లేదు. సీట్లు పెంచాలనుకుంటే అఖిలపక్షాన్ని పిలిచి మాట్లాడాలి. ఏ ప్రాతిపదికన 50 శాతం సీట్లు పెంచుతారు? సీట్లు 50 శాతం పెంచాలని మోదీకి ఏ దేవుడు చెప్పాడు? 50శాతం సీట్లు పెంచితే ఉత్తరాది, దక్షిణాది మధ్య తీవ్ర అంతరం ఏర్పడుతుంది. దక్షిణాదిపై చూపుతున్న వివక్షతో దేశ సమగ్రతకు ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందని హెచ్చరించారు

దక్షిణాది రాష్ట్రాల పట్ల వివక్షను మరింత పెంచేలా భాజపా వ్యవహరిస్తోందన్నారు.
దక్షిణాది రాష్ట్రాల పరిస్థితి.. పన్నులు కట్టడం, దిల్లీకి వెళ్లి సలాం కొట్టడం అన్నట్లుగా ఉంది. దీనికి మేం వ్యతిరేకం. దక్షిణాది రాష్ట్రాలు దేశానికి ఫైనాన్షియల్ కేపిటల్స్. ఉత్తరాది రాష్ట్రాలు పొలిటికల్ కేపిటల్స్. పొలిటికల్ కేపిటల్స్ ఎప్పుడూ ఫైనాన్షియల్ కేపిటల్స్‌ని తక్కువగా చూస్తాయి. దక్షిణాది రాష్ట్రాలు ద్వితీయ శ్రేణి పౌరులుగా మిగిలిపోతారని అన్నారు. హైబ్రిడ్ ప్రాతిపదికన సీట్లు పెంచాలనేది మా డిమాండ్. కొత్తగా పెంచే సీట్లలో 50 శాతానికి జీడీపీని ప్రాతిపదికగా తీసుకోవాలి. కొత్తగా పెంచే సీట్లలో 136 సీట్లు జీడీపీ వృద్ధి ఆధారంగా పెంచాలి. మరో 136 సీట్లను జనాభా ప్రాతిపదికగా పెంచాలి. దేశానికి ఆదాయం ఇస్తున్న రాష్ట్రాలను గౌరవించాలి. చిన్న రాష్ట్రాలకు కూడా న్యాయం జరిగేలా గతంలో సీట్ల కేటాయింపు జరిగిందని రేవంత్‌రెడ్డి అన్నారు. మీడియా సమావేశంల మంత్రులు భట్టి విక్రమార్క, పొన్నం ప్రభాకర్, కోమటిరెడ్డి, సీతక్క, పొంగులేటి, ఎంపిలు రఘురామిరెడ్డి, మల్లు రవి, సలహాదారు కేశవరావు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ టీచర్లకు స్మార్ట్ ఫోన్లు



ఖమ్మం: సంక్షేమ పథకాల అమలు, మహిళల ఆర్థిక స్వావలంబన దిశగా ముందడుగు వేసింది. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఖమ్మంలో జరిగిన పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొని, అంగన్వాడీ టీచర్లకు స్మార్ట్ ఫోన్లు, వికలాంగులకు ట్రై సైకిళ్లు, మహిళలకు కుట్టు మిషన్లను పంపిణీ చేశారు. అంగన్వాడీ టీచర్లకు స్మార్ట్ ఫోన్ల పంపిణీ సందర్భంగా మంత్రి తుమ్మల కీలక వ్యాఖ్యలు చేశారు. అంగన్వాడీల సేవలు అమూల్యమని, రాజకీయాలకు అతీతంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. 'అంగన్వాడీలకు రాజకీయాలతో పనిలేదు. పేద ప్రజలకు, చిన్నారులకు సేవ చేసే గొప్ప భాగ్యం మీకు దక్కింది. యూనియన్ల పేరుతో గొడవలు చేయడం వల్ల జీవితాలు బాగుపడవు, నిబద్ధతతో పనిచేస్తే మీ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుంది' అని మంత్రి చెప్పారు. స్మార్ట్ ఫోన్ల కొనుగోలుపై జరుగుతున్న ప్రచారాన్ని ఆయన ఖండించారు. నేరుగా కంపెనీ నుంచే అతి తక్కువ ధరకే ఫోన్లు కొనుగోలు చేశామని, పారదర్శకత కోసమే ఈ డిజిటల్ విప్లవాన్ని అంగన్వాడీల్లో ప్రవేశపెట్టామని స్పష్టం చేశారు. జిల్లావ్యాప్తంగా అంగన్వాడీలకు కొత్త భవనాల నిర్మాణం చేపడుతున్నామని, గతంలో తానే మంత్రిగా ఉన్నప్పుడు రెండుసార్లు జీతాలు పెంచిన విషయాన్ని ఆయన గుర్తుకు తెచ్చుకున్నారు. మంత్రి క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన 'ఇందిరా మహిళా శక్తి సంబరాల'లో భాగంగా 500 మంది మహిళలకు కుట్టు మిషన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మహిళా సంక్షేమంపై ప్రభుత్వం చేస్తున్న ఖర్చును మంత్రి వివరించారు. డ్వాక్రా మహిళల కోసం ఈ ఏడాది 23 వేల కోట్ల రూపాయల రుణాలను మంజూరు చేశామని తెలిపారు. మహిళలకు ఆర్టీసీ ఉచిత బస్సు ప్రయాణం ద్వారా ఇప్పటివరకు 10 వేల కోట్ల రూపాయల లబ్ధి చేకూరిందని పేర్కొన్నారు. పేదలందరికీ సన్నబియ్యం అందించడం కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం 14 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తోందని, గత ప్రభుత్వ హయాంలో జరిగిన రేషన్ బియ్యం అక్రమాలకు అడ్డుకట్ట వేశామని చెప్పారు. ముఖ్యంగా మహిళలు తమ పిల్లల చదువుపై దృష్టి సారించాలని మంత్రి కోరారు. ఖమ్మం జిల్లాలో 3,000 మంది
పిల్లలకు గురుకులాల్లో చదువుకునే అవకాశం ఉందని, ఒక్కో విద్యార్థిపై ప్రభుత్వం ఏడాదికి 1.50 లక్షల రూపాయలు ఖర్చు చేస్తోందని వెల్లడించారు. ఉన్నత విద్య చదివిస్తేనే కుటుంబాలు పేదరికం నుంచి బయటపడతాయని ఆయన వెల్లడించారు.

# ఇంటర్ ఫలితాల్లో ఆదర్శ మోడల్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ








**చింతపల్లి,ఏప్రిల్ 13,మన సాక్షి:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదివారం విడుదల చేసిన ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం, విద్యార్థుల యొక్క పరీక్ష ఫలితాలను వెబ్సైట్ ద్వారా అందజేయడం జరిగింది. చింతపల్లి మండల కేంద్రంలోని స్థానిక ఆదర్శ మోడల్ పాఠశాలలో ఈ విద్యా సంవత్సరం ఏ.రుద్ర ప్రసాద్ ఎంపీసీ ఫస్ట్ ఇయర్ 326 /470, జి. శ్రీజ బైపీసీ ఫస్టియర్ 349 / 440, పి.సాయి కీర్తన సీఈసీ ఫస్ట్ ఇయర్ 459/500, మార్కులను సాధించారు. అదే విధంగా ద్వితీయ సంవత్సరం విద్యార్థులు డి.స్పందన ఎంపీసీ సెకండ్ ఇయర్ 937/1000, వి సంజు బైపీసీ సెకండ్ ఇయర్,851/1000, టి.సౌజన్య సిఈసి సెకండియర్, 628/1000, మార్కులు సాధించి ప్రతిభ
కనబరిచారు. ఈ సందర్భంగా ఆదర్శ మోడల్ పాఠశాల నుండి ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపాల్, ఇంచార్జ్ ప్రిన్సిపాల్ వెంకట్ రెడ్డి,అధ్యాపక బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు వారికి అభినందన శుభాకాంక్షలు తెలియజేశారు.

# మహనీయులు.. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా సిఎం రేవంత్ నివాళి

హైదరాబాద్:భారత రాజ్యాంగ రూపశిల్పి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిఆ మహనీయునికి ఘన నివాళులు అర్పించారు. అణగారిన వర్గాల సంక్షేమం కోసం అంబేద్కర్ గారు చేసిన కృషిని ఆయన కొనియాడారు. దళిత, గిరిజన, బడుగు, బలహీన వర్గాలు, మహిళల సాధికారతకు ఆయన నిరంతరాయంగా కృషి చేశారని గుర్తు చేశారు. దేశ భవిష్యత్తును తనముందుచూపుతో ఊహించి, దార్శనికతతో రాజ్యాంగాన్ని రూపొందించిన



అంబేద్కర్ గారు భావి తరాలకు స్ఫూర్తిగా నిలిచారని స్మరించారు. అణగారిన వర్గాల ప్రజల హక్కులకు అంబేద్కర్ గారు చేసిన పోరాటం యావత్ ప్రపంచానికి ఆదర్శమని చెప్పారు. ఆ మహనీయుని ఆశయాల సాకారానికి మనమంతా కృషి చేయాలని ముఖ్యమంత్రి గారు పిలుపునిచ్చారు. బాబాసాహెబ్ ఆలోచనల నుంచి ప్రేరణ పొందిన ప్రజాప్రభుత్వం ఎస్సీ ఉపకులాల వర్గీకరణ, బీసీ రిజర్వేషన్ల పెంపు వంటి కీలక నిర్ణయాలు తీసుకుందని గుర్తు చేశారు. ఎస్సీ ఎస్టీ సబ్ ఎ÷-లాన్ అమలు చేయటంతో పాటు రాష్ట్రంలో దళిత, గిరిజన వర్గాల సంక్షేమానికి ప్రాధాన్యమిస్తోందన్నారు. ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్లలో గతంలో ఎప్పుడూ లేని విధంగా మెస్ ఛార్జీలు, కాస్మోటిక్ ఛార్జీలు ప్రజాప్రభుత్వంపెంచిందని గుర్తు చేశారు. ÷ూష్ట్రంలో ప్రతి నియోజకవర్గానికి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణం చేపడుతుందని అన్నారు. దీంతో అన్ని వర్గాలు, అన్ని మతాల పిల్లలందరూ ఒకే చోట నాణ్యమైన విద్యాబోధనను అందుకుంటారని ఆశాభావం వ్యక్తం చేశారు.

## రోడ్డు ప్రమాదాలను అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ నడుం బిగించాలి

**చింతపల్లి,ఏప్రిల్ 13,మన సాక్షి:**



ప్రతినిత్యం జరుగుతున్న రోడ్డు ప్రమాదాలను అరికట్టేందుకు ప్రతి ఒక్కరం నడుం బిగిద్దామని నాంపల్లి సిఐ రాజు, నసర్లపల్లి సర్పంచ్ మాలతి వెంకటయ్యలు పేర్కొన్నారు. సోమవారం చింతపల్లి మండల పరిధిలోని నసర్లపల్లి గ్రామంలో ప్రజా పాలన– ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా రోడ్డు ప్రమాదాల నివారణపై గ్రామ ప్రజలతో అవగాహన సభ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ స్థాయిలో సర్పంచ్ ఆధ్వర్యంలో 9 మందితో రోడ్డు భద్రత కమిటీని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర రహదారిపై ప్రమాదాలు ఏ విధంగా చోటు చేసుకుంటున్నాయో పలు విషయాలపై నాంపల్లి సిఐ రాజు, చింతపల్లి ఎస్సై ముత్యాల రామ్మూర్తి గ్రామ ప్రజలకు పూర్తిగా అవగాహన కల్పించారు. ముఖ్యంగా వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్ లేకుండా సీట్ బెల్ట్ పెట్టుకోవడం, ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడపడం, రోడ్డు రవాణా రూల్స్ పాటించకపోవడం, రోడ్డు ప్రక్కన ఉన్నటువంటి పురాతన బావులను పూడ్చక పోవడం, రోడ్లపై చెట్ల పొదలను తొలగించకపోవడం ఇటువంటి వాటి పట్ల మనం నిర్లక్ష్యంగా ఉండడంతోనే రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని పేర్కొన్నారు. అనంతరం గ్రామ ప్రజలచే రోడ్డు భద్రత నియమ నిబంధనలు పాటిస్తామని ప్రమాణ స్వీకారం చేయించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వినోద్ రెడ్డి, ఉపసర్పంచ్ వడ్లకొండ నరసింహ యాదవ్, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, అంగన్వాడి టీచర్లు, యువకులు, పోలీస్ సిబ్బంది తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణ కోసం అవగాహన

**తుంగతుర్తి,ఏప్రిల్ 13, మన సాక్షి:**



తుంగతుర్తి మండల పరిధిలోని తుంగతుర్తి వెంపటిగ్రామాలలో రోడ్డు భద్రత అవగాహన సదస్సులునిర్వహించాము. జాగ్రత్తగా వాహనాలు నడుపుతామని, లేకుంటేవాహనం నడపమని గ్రామాలలో తీర్మానాలు చేసిన రోడ్డు భద్రత కమిటీలు.ఎస్సై క్రాంతి కుమార్ మాట్లాడుతూ తుంగతుర్తి, వెంపటి గ్రామాలలో నిర్వహించిన రోడ్డు భద్రత గ్రామసభల్లో పాల్గొన్న రెవెన్యూ, పోలీస్ అధికారులు. మండల పరిధిలోని అన్ని గ్రామాలలో పోలీసుల, గ్రామ పరిపాలన అధికారుల ఆధ్వర్యంలో గ్రామ సభలు నిర్వహించడం జరిగింది.ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ కార్యక్రమంలో భాగంగా తుంగతుర్తి పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న అన్ని గ్రామాలలో పోలీస్, రెవెన్యూ, ఆర్ అండ్ బి, గ్రామ పాలన అధికారుల సమన్వయంతో అరైవ్ ఆలైవ్ రోడ్డు భద్రత అవగాహన ప్రజా చైతన్య సదస్సును నిర్వహించాము అని మాట్లాడుతూప్రతి గ్రామంలో గ్రామ పాలన అధికారులు, గ్రామ ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, మహిళలు, గ్రామానికి చెందిన పదవీ విరమణ పొందిన ప్రభుత్వ ఉద్యోగులతో కలిపి గ్రామీణ రోడ్డు భద్రత కమిటీలను ఏర్పాటు చేశాము.వాహనాలకు అన్ని అనుమతి పత్రాలు కలిగి ఉండాలని తెలిపారు.

## పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రోడ్డు భద్రత గ్రామ సభలు

**గుర్రంపోడు, ఏప్రిల్ 13,మన సాక్షి :**



నల్గొండ జిల్లా గుర్రంపోడు మండలంలో రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా పోలీసు శాఖ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'అరైవ్ అలైవ్' కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండలంలోని 38 గ్రామ పంచాయతీల్లో రోడ్డు భద్రత గ్రామ సభలను నిర్వహించారు. ఈ సందర్భంగా పాల్వాయి గ్రామంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సభలో అధికారు లు, ప్రజాప్రతినిధులు పాల్గొని ప్రజలకు ట్రాఫిక్ నియమాలపై విస్తృత అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా స్థానిక ఎస్సై వెంకన్న మాట్లాడుతూ.. రోడ్డు ప్రమాదాలు అధిక శాతం నిర్లక్ష్యం, అతివేగం, ట్రాఫిక్ నిబంధనల పట్ల అవగాహన లేకపోవడం వల్లే జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ప్రజల్లో చైతన్యం కల్పించేందుకు ఈ కార్యక్రమం చేపట్టామని, ప్రతి వాహనదారుడు హెల్మెట్,సీట్ బెల్ట్ ధరించడాన్ని తప్పనిసరిగా అలవాటు చేసుకోవాలని సూచించారు.మండలంలోని 38 గ్రామ పంచాయతీల్లో విలేజ్ పోలీస్ ఆఫీసర్లు రోడ్డు భద్రత గ్రామసభలను నిర్వహించి

, రోడ్డు సేఫ్టీ కమిటీలను నియమించడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో తహశీల్దార్ ఎన్. కరుణశ్రీ, మండల వ్యవసాయాధికారి కంచర్ల మాధవరెడ్డి,ప్రధానోపాధ్యాయురాలు విజయలక్ష్మి, స్థానిక సర్పంచ్ బైరెడ్డి సత్యనారాయణ, ఉప సర్పంచ్ మంచికంటి ప్రసాద్, పంచాయితీ కార్యదర్శి సైదులు, స్థానిక ప్రజలు, యువత ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

## రాజగోపాల్ రెడ్డికి మంత్రి ఇవ్వాలని పాదయాత్ర

**నాంపల్లి( మునుగోడు),ఏప్రిల్ 13, మన సాక్షి :**



మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి రాష్ట్ర మంత్రివర్గంలో స్థానం దక్కాలని కోరుకుంటూ ముష్టిపల్లికి చెందిన ముష్టిపల్లి లింగస్వామి చేపట్టిన పాదయాత్ర మంగళవారం నాటికి నాలుగో రోజుకు చేరుకుంది. తన అభిమాన నాయకుడు మంత్రి అయితే నియోజకవర్గం అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని లింగస్వామి ఆకాంక్షించారు.యాత్ర ముగింపు దశకు చేరుకుంటున్న తరుణంలో లింగస్వామి కీలక ప్రకటన చేశారు. ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన చెరువుగట్టు శ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి ఆలయానికి చేరుకున్న అనంతరం, కొండపై ఉన్న ఆలయ మెట్లను ఆయన మోకాళ్లపై నడుస్తూ ఎక్కి స్వామివారికి తన మొక్కును సమర్పించనున్నారు. నాయకుడిపై ఉన్న అచంచలమైన అభిమానంతో ఆయన చేస్తున్న ఈ కఠిన దీక్ష స్థానికంగా చర్చనీయాంశమైంది.పాదయాత్ర నాలుగో రోజుకు చేరుకున్న సందర్భంగా దారిపొడవునా ప్రజలు లింగస్వామికి నీరాజనాలు పలికారు. ఈ కార్యక్రమంలో ఉడుతలపల్లి గ్రామ సర్పంచ్ కావలి శివాని సురేష్, మాజీ సర్పంచులు కావలి ఆంజనేయులు, మేకల వెంకన్న, ఇందిరమ్మ కమిటీ సభ్యులు బుసిపాక శంకర్, వార్డ్ మెంబర్ కావలి అశోక్ పాల్గొని మద్దతు తెలిపారు. వారితో పాటు గంట వెంకన్న, మెరుగు చిరంజీవి, కొంక నరేందర్, అనిల్, మల్లయ్య తదితర గ్రామస్తులు లింగస్వామి వెన్నంటి నడిచి ధైర్యాన్ని నింపారు.

## ఇంటర్‌లో 989 మార్కులతో శ్రీలత రికార్డు

**గుర్రంపోడు, ఏప్రిల్ 13,మన సాక్షి :**



పట్టుదల ఉంటే పేదరికం అడ్డుకాదని వెంకటాపురం(కె) గ్రామానికి చెందిన చింతల శ్రీలత నిరూపించింది. చింతల లింగయ్య కుమార్తె అయిన శ్రీలత, ఇటీవల వెలువడిన ఇంటర్మీడియట్ ఫలితాల్లో 1000 మార్కులకు గాను 989 మార్కులు సాధించి అందరి ప్రశంసలు అందుకుంటోంది. శ్రీలత తన ప్రాథమిక విద్యను (3, 4 తరగతులు) వెంకటాపురం(కె) లోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల లో పూర్తి చేసింది. అనంతరం 5వ తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు నల్గొండలోని ఎస్ ఎల్ బి సి బాలికల గురుకుల పాఠశాల/కళాశాలలో విద్యనభ్యసించింది. మొదటి నుండి చదువులో చురుగ్గా ఉండే శ్రీలత, ఇప్పుడు ఇంటర్ ఫలితాల్లో టాప్ మార్కులు సాధించి తన గ్రామానికి,పాఠశాలకు మంచి పేరు తెచ్చింది.శ్రీలతకు ప్రాథమిక పాఠశాలలో విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులు మారం జగదీశ్వర్ రెడ్డి ఆమె ప్రతిభను చూసి గర్విస్తున్నారు. చిన్నతనం నుంచే శ్రీలత ఎంతో క్రమశిక్షణతో, నేర్చుకోవాలనే తపనతో ఉండేదని, ఆమె కష్టానికి తగిన ఫలితం దక్కిందని ఆయన అభినందించారు. భవిష్యత్తులో ఆమె మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు.
శ్రీలత సాధించిన ఈ విజయానికి తల్లిదండ్రులు, గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# అంగన్‌వాడీలో పోషక అభియాన్ కార్యక్రమం

**పెన్ పహాడ్,ఏప్రిల్ 13,మన సాక్షి:**




నాగులపహాడ్ గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో పోషక అభియాన్ కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. అంగన్వాడి టీచర్ లక్ష్మి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం కేవలం ఒక ప్రభుత్వ కార్యక్రమంగా కాకుండా, గ్రామ ప్రజల ఆరోగ్యంపై శ్రద్ధ చూపించే మానవీయ ప్రయత్నంగా నిలిచింది.
గ్రామంలోని చిన్నారులు, గర్భిణీ స్త్రీలు, బాలింతలు ఆరోగ్యంగా ఉండాలనే లక్ష్యంతో నిర్వహించిన ఈ కార్యక్రమానికి గ్రామస్తులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. అంగన్‌వాడీ సిబ్బంది చిన్నారులకు పోషకాహారం ప్రాముఖ్యతను వివరించడంతో పాటు, తల్లులకు సమతుల ఆహారం తీసుకోవడం ఎంత అవసరమో అవగాహన కల్పించారు. చిన్నారులు ఆరోగ్యంగా పెరిగితేనే దేశ భవిష్యత్తు బలంగా ఉంటుంది అనే సందేశాన్ని ఈ కార్యక్రమం ద్వారా అందించారు. గ్రామంలోని ప్రతి చిన్నారి ఆరోగ్యంగా, ఆనందంగా ఎదగాలని ఆశిస్తూ... పోషకాహారం ప్రాముఖ్యతను గుర్తుచేసిన ఈ పోషక అభియాన్ కార్యక్రమం గ్రామ ప్రజలలో మంచి స్పందన పొందింది. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నిరంజన్ రెడ్డి, ఉప సర్పంచ్ రాయి రమేష్, వార్డ్ మెంబర్లు బక్కమ్మ, గ్రామ కార్యదర్శి దివ్యభారతి,ప్రభుత్వ ఉపాధ్యాయులు కృష్ణమూర్తి, ఆశా కార్యకర్త పార్వతీ, విబికె ప్రమీల అంగనవాడి సహాయకురాలు త్రివేణి గ్రామస్తులు గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

**తుంగతుర్తి,ఏప్రిల్ 13, మన సాక్షి:**



తుంగతుర్తి మండల పరిధిలోని అన్నారం. కేశపురం వెలుగు పెల్లి. బండ రామారం. రామన్నగూడెం. తో పాటు పలు గ్రామాలలో దొడ్డు వరి ధాన్యం మహిళా సంఘాల ద్వారా రైతు సేవా సహకార సంఘాల ద్వారా కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తుంగతుర్తి మార్కెట్ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి. వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న. ఏబీఎన్ యాదమ్మ పలువురు సీసీలు గ్రామ సర్పంచులు పలు గ్రామాల రైతులు పాల్గొని ధాన్యం కొనుగోలు కేంద్రాలను మొదలుపెట్టడం జరిగిందన్నారు. రైతులు ధాన్యాన్ని 17 శాతం మ్యాచరు వచ్చే విధంగా ధాన్యాన్ని ఆరబోసి గాలి మరద్వారా శుభ్రం చేసి ధాన్యానికి 2389 రూపాయలు బి గ్రేడ్ ధాన్యానికి 2369 రూపాయలు మద్దతు ధర ఇస్తున్నట్లు మార్కెట్ చైర్మన్ రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ మహిళా సంఘాల ద్వారా తెలంగాణ రాష్ట్రంలో నూతన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం రైతు మేలు కోసం రైతులకు గిట్టుబాటు ధర కల్పిస్తూ యంత్రాలకు సబ్సిడీ ద్వారా తక్కువ ధరకు ట్రాక్టర్లు యంత్రాలను రైతులకు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి కోర్కుప్పల నరేష్. ఎన్ ఎస్ సి ఐ యువజన నాయకులు అశోక్ పలు గ్రామాల ఐకెపి కేంద్రాల సంఘం సభ్యులు మహిళా సంఘాల నిర్వాహకులు పాల్గొన్నారు.

## మొదటి సంవత్సరంలో 100 శాతం ఉత్తీర్ణత

**చింతపల్లి,ఏప్రిల్ 13,మన సాక్షి:**



చింతపల్లి మండల కేంద్రంలోని కస్తూరిబా జూనియర్ కాలేజీలో ఆదివారం వెలువడిన ఇంటర్ పరీక్షా ఫలితాలలో ఎం పి హెచ్ డబ్ల్యు మొదటి సంవత్సరంలో విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఆ పాఠశాల స్పెషల్ ఆఫీసర్ వాసవి పేర్కొన్నారు.. మొదటి సంవత్సరం పదిమంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా, పదిమంది విద్యార్థులు ఉత్తమ మార్కులు సాధించి ఉత్తీర్ణత కనబరిచారు. ఈ సందర్భంగా ఎస్.కె, సమీరా 500 మార్కులకు గాను 486 అత్యధిక మార్కులు సాధించినట్లు ఆ పాఠశాల స్పెషల్ ఆఫీసర్ వాసవి తెలిపారు. ఈ సందర్భంగా మొదటి సంవత్సరంలోనే ఎం పి హెచ్ డబ్ల్యు నుండి ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులనుఆమె అభినందించారు. అదేవిధంగా ఉత్తమ సాధించిన ఎస్. కె సమీరాను, చింతపల్లి మండల విద్యాశాఖ అధికారి నీరుడు అంజయ్య, స్థానిక సర్పంచ్ కా సారం శ్వేతా శ్రీనివాసులు, ఉప సర్పంచ్, గ్రామ పెద్దలు, పాఠశాల అధ్యాపక బృందం, ఉత్తమ ర్యాంకు సాధించిన ఎస్.కె సమీరాను అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## గ్రామస్థులు రోడ్డు భద్రత నియమాలు పాటించాలి

**హాలియా ఏప్రిల్ 13,మన సాక్షి:**




అనుముల మండలం కొత్తపల్లి గ్రామంలో జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆదేశాల మేరకు "99 రోజుల ప్రజా పాలన – ప్రణాళిక -- అరైవ్ అలీవ్ " కార్యక్రమంలో భాగంగా సోమవారం హాలియా ఎస్ఐ సాయి ప్రశాంత్ ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామ సభలో పలు అంశాలపై చర్చించి తీర్మానాలు చేశారు.హైస్కూల్ సమీపంలో స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయడం,రోడ్డు పక్కన పశువుల నిలిపే ప్రదేశాలను గుర్తించడం,రోడ్లపై వాహనాల తప్పు పార్కింగ్ నివారించడం, రోడ్లపై వరి ఎండబెట్టడాన్ని నిషేధించడం అనంతరం సంబంధిత ప్రదేశాలను పరిశీలించి తక్షణ తాత్కాలిక చర్యలు చేపట్టామని ఎస్ఐ అన్నారు.హైవే రోడ్డు మార్గం లొ శాశ్వత పరిష్కారాల కోసం నేషనల్ హైవే ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కి లేఖ రాశామని తెలిపారు.అదేవిధంగా గ్రామస్థులందరూ 100 శాతము వాహన బీమా కలిగి ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమం తహసీల్దార్ చందర్ రావు (అనుముల), గ్రామ సర్పంచ్ బ్రాహ్మరెడ్డి,వార్డు సభ్యులు, పాఠశాల ఉపాధ్యాయులు,నేషనల్ హైవే ఏఈ సుష్మ,గ్రామ కార్యదర్శి, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఒకే మొబైల్ నెంబర్‌ను అన్ని ప్రభుత్వ పథకాలకు అనుసంధానం చేసుకోవాలి

**చింతపల్లి, ఏప్రిల్ 13,మన సాక్షి:**



రైతులు ప్రభుత్వం అందజేస్తున్న రైతు భరోసా, ఫార్మర్స్ రిజిస్ట్రీ మరియు ఫెర్టిలైజర్ బుకింగ్ యాప్‌లలో ఒకే మొబైల్ నెంబర్ ద్వారా నమోదు చేసుకోవాలని చింతపల్లి మండల వ్యవసాయ శాఖ అధికారిని శ్రావణ కుమారి పేర్కొన్నారు . సోమవారం ఆమె చింతపల్లి మండల కేంద్రంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. , ప్రభుత్వ పథకాలు అదేవిధంగా ఎరువుల కొనుగోలు ప్రక్రియను మరింత సులభతరం చేసేందుకు రైతులు ఈ చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ మూడు విభాగాల్లో వేర్వేరు నెంబర్లు ఉన్నట్లయితే, భవిష్యత్తులో ఎరువుల బుకింగ్ సమయంలో సాంకేతిక ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉందని ఆమె హెచ్చరించారు. ఒకవేళ నెంబర్లు వేర్వేరుగా ఉన్నా లేదా పాత నంబర్ అందుబాటులో లేకపోయినా, వెంటనే సంబంధిత అగ్రికల్చరల్ ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్లను (ఏఈఓ) సంప్రదించి ఒకే నంబర్ ఉండేలా అప్‌డేట్ చేయించుకోవాలని రైతులకు విజ్ఞప్తి చేశారు. దీనివల్ల ప్రభుత్వ లబ్ధి నేరుగా, వేగంగా అందుతుందని ఆమె వివరించారు. ఈ సమావేశ కార్యక్రమంలో ఏఈవోలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్ తో పాడి గేదెలు మృతి..!

**పెన్ పహాడ్,ఏప్రిల్ 13,మన సాక్షి:**



మండల పరిధిలోని ధూపహాడ్ గ్రామంలో విద్యుత్ షాక్ తో పాడి గేదెలు మృతి చెందిన సంఘటన వెలుగులోకి వచ్చింది. పాడి గేదెల యజమాని దొంగరి మురళయ్య తెలిపిన వివరాల ప్రకారం రోజు మాదిరిగా పశువులను మేపుటకు వెళ్ళగా విద్యుత్ లైన్ వైర్ తెగి ఉండడంతో మేత మేస్తూ గేదెలు అట్టి వేరుకు తగలడంతో విద్యుత్ షాక్ తగలడంతో రెండు పాడి గేదెలు మృతి చెందాయని ఆయన తెలిపినారు. రెండు గేదెల విలువ లక్ష రూపాయలు ఉంటుందని ప్రభుత్వం నుండి అధికారుల నుండి మాకు సహకారం అందించాలని ఆయన అధికారులను వేడుకుంటున్నట్టు తెలిపినారు.

## నేడు బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహ ప్రతిష్ట

**తుంగతుర్తి మనసాక్షి ఏప్రిల్ 13.**

తుంగతుర్తి మండల పరిధిలోని గొట్టిపర్తి గ్రామంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ నూతన విగ్రహాన్ని ప్రారంభించుటకు ముఖ్యఅతిథిగా శాసనసభ్యులు మందుల సామెల్ ఎంపీ చామరి కిరణ్ కుమార్ రెడ్డి. రాష్ట్ర ఎఐసిసి సభ్యులు సర్వోత్తమ్ రెడ్డి. రాష్ట్ర రైతు కమిటీ సభ్యులు చెవిటి వెంకన్న యాదవ్ తో పాటు గ్రామ సర్పంచ్ చిలుకల మంజుల వెంకన్న ఆధ్వర్యంలో జయంతి వేడుకలు నిర్వహించడం జరుగుతున్నది. కావున మన మండల పరిధిలోని పలు గ్రామాల ప్రజలు విద్యావంతులు ప్రజాప్రతినిధులు ప్రభుత్వ అధికారులు ఈ కార్యక్రమంలో పాలుపంచుకొని విజయవంతం చేయాలని గ్రామ సర్పంచ్ చిలుకల మంజుల వెంకన్న మాట్లాడుతూ గ్రామంలో గత కొన్ని సంవత్సరాల నుండి నూతన విగ్రహాన్ని ఏర్పాటు చేయుటకు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఇంటర్ ఫలితాల్లో విద్యార్థుల ప్రతిభ..!

**తుంగతుర్తి,ఏప్రిల్ 13, మన సాక్షి:**



తుంగతుర్తి మండలంలోని ఇంటర్ ఫలితాల్లో మైనార్టీ గురుకుల పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచారు ప్రథమ సంవత్సరంలో నాగుల మీద వందల నలభై ఐదు వందలు మార్కులు సాధించారు. బైపిసి గ్రూపులలో 62 మంది విద్యార్థులు గాను 61 మంది సాధించారు సంవత్సరంలో యశ్వంత్ 983 బై 1000 బైపిసి లో రాము 966 బై 1000 ఎంపీ సి ప్రథమ సంవత్సరంలో సాయి చైతన్య 465 బై 470 మార్కులు సాధించారు అలాగే సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో 53 మంది విద్యార్థులకు గాను 46 మంది ఉత్తీర్ణత సాధించారు ద్వితీయ సంవత్సరం ఒకేషనల్ కోర్సులో 32 మంది విద్యార్థులకు గాను 32 మంది పాసయ్యారు. ప్రొఫెషనల్ గ్రూపులో శివాని 970 ద్వితీయ సంవత్సరం హెచ్ఈసి లో మౌనిక 389 బై 1000 మార్కులు సాధించారు మొదటి సంవత్సరం హెచ్సీసీలో 49 మంది విద్యార్థులు గాను 38 మంది ఉత్తీర్ణత సాధించారు ట్రైబల్ వెల్ఫేర్ బాలికల జూనియర్ కళాశాలలో ద్వితీయ సంవత్సరం ఎంపీసీ విభాగంలో 17 మంది విద్యార్థులకు గాను 15 మంది పాసయ్యారు బైపిసి విభాగంలో 34 మంది విద్యార్థులకు 34 మంది ఉత్తీర్ణత సాధించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ద్వితీయ సంవత్సరంలో 55 మంది విద్యార్థులకు 44 మంది ఉత్తీర్ణత సాధించారు ధర్మ సంవత్సరంలో 71 మంది విద్యార్థులకు గాను 46 మంది ఉత్తీర్ణత సాధించారు.

# గుర్రంపోడు మోడల్ స్కూల్ విద్యార్థిని ఘనత

**గుర్రంపోడు,ఏప్రిల్ 13,మన సాక్షి :**



ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో నల్గొండ జిల్లా గుర్రంపోడు మండల కేంద్రంలోని తెలంగాణ మోడల్ స్కూల్ విద్యార్థిని పోలే స్వాతి అద్భుత ప్రతిభ కనబరిచారు. బుధవారం విడుదలైన ఫలితాల్లో ఎంపీసీ విభాగంలో స్వాతి 1000 మార్కులకు గాను ఏకంగా 957 మార్కులు సాధించి మండల స్థాయిలో టాపర్‌గా నిలిచారు. గ్రామీణ ప్రాంతంలోని ప్రభుత్వ విద్యాసంస్థలో చదువుకుంటూ, పరిమిత వనరులతోనే కార్పొరేట్ కాలేజీలకు దీటుగా మార్కులు సాధించడం పట్ల సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది. స్వాతి సాధించిన ఈ విజయం పట్ల పాఠశాల ప్రిన్సిపాల్, అధ్యాపక బృందం ఆమెను ఘనంగా సన్మానించారు. స్వాతి తన విజయంపై స్వాతి స్పందిస్తూ.. "ఉపాధ్యాయుల సరైన మార్గదర్శకత్వం, తల్లిదండ్రుల ప్రోత్సాహం వల్లే ఈ ఘనత సాధించగలిగాను. క్రమం తప్పకుండా చదవడం, సందేహాలను వెంటనే నివృత్తి చేసుకోవడం నాకు సహాయపడింది" అని ఆనందం వ్యక్తం చేసింది. భవిష్యత్తులో ఉన్నత విద్యను అభ్యసించి సమాజానికి సేవ చేస్తానని ఆమె ధీమా వ్యక్తం చేసింది. మండలంలోని పలువురు ప్రముఖులు, విద్యావేత్తలు స్వాతికి మరియు ఆమె కుటుంబ సభ్యులకు అభినందనలు తెలుపుతూ, గ్రామీణ ప్రాంత విద్యార్థులకు స్వాతి ఒక స్ఫూర్తిప్రదాత అని కొనియాడారు.

# బదిలీపై వెళ్తున్న న్యాయమూర్తులకు వీడ్కోలు

**నల్లగొండ, ఏప్రిల్ 13,మన సాక్షి.**



ఉమ్మడి నల్లగొండ జిల్లాలో న్యాయమూర్తిగా వివిధ హోదాలలో పనిచేసేందుకు లభించిన అవకాశం అమూల్యమైనదని నల్లగొండ జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎం.నాగరాజు అన్నారు. సోమవారం నల్లగొండ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నల్లగొండ జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎం.నాగరాజు వికారాబాద్ జిల్లా ప్రధాన న్యాయమూర్తిగా,నల్లగొండ జిల్లా మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి జి.సంపూర్ణ ఆనంద్ రంగారెడ్డి జిల్లా కోర్టుకు చైర్మన్, ల్యాండ్ రిఫార్మ్స్ అప్పిలేట్ ట్రిబ్యునల్‌గా, అలాగే రెండవ అదనపు జిల్లా ఒ సెషన్స్ జడ్జి కోర్టు, అదనపు సెషన్స్ జడ్జి కోర్టుకు బదిలీపై వెళ్తున్న సందర్భంగా ఘనంగా వీడ్కోలు పలకడం జరిగింది. బదిలీపై వెళ్తున్న న్యాయమూర్తులను శాలువాలతో ఘనంగా సన్మానించి సత్కరించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎం.నాగరాజు మాట్లాడుతూ ఉమ్మడి నల్లగొండ జిల్లాలో వివిధ హోదాలలో న్యాయమూర్తిగా సుదీర్ఘకాలం పనిచేసి వృత్తిరీత్యా బదిలీపై వెళ్లడం అనేది సహజమైన ప్రక్రియలో భాగమైనప్పటికీ, బదిలీపై వెళ్తున్న సందర్భంలో న్యాయవాదులు బాధను వ్యక్తం చేయడం మేము కూడా సహజంగా బాధపడే విషయం అన్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా న్యాయవాదులతో ఉన్న అనుబంధం మర్చిపోలేనిది అన్నారు. ఈ జిల్లా న్యాయవాదులను చూసి నేను చాలా నేర్చుకోవడం జరిగిందన్నారు.ఎక్కడ పనిచేసినా న్యాయ వ్యవస్థ బలోపేతానికి కృషి చేస్తానన్నారు.జిల్లా మొదటి అదనపు న్యాయమూర్తి జీ సంపూర్ణ ఆనంద్ మాట్లాడుతూ బార్ అండ్ బెంచ్ రిలేషన్స్ కొనసాగించడంలో న్యాయవాదులు అందించిన సహకారంతోనే ఇక్కడ సుదీర్ఘకాలం పని చేయగలిగామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు సతీష్ కుమార్ ప్రధాన కార్యదర్శి బచ్చనబోయిన అశోక్ కుమార్, సీనియర్ న్యాయవాదులు రామచందర్ రావు,మునగాల నారాయణరావు,నూకల నరసింహారెడ్డి,అమరేందర్ రెడ్డి, జి.జవహర్ లాల్, మేడ మోహన్ రెడ్డి, మరియు బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు పజ్జూరి స్వామి గౌడ్,నూకల సంధ్యారాణి, సహాయ కార్యదర్శి సూరేపల్లి అమరావతి, కోశాధికారి ఎండి ఫిరోజ్, గేమ్స్ సెక్రటరీ నారబోయిన ప్రసన్న కుమార్, సభ్యులు గుర్రం వెంకట్ రెడ్డి, పులిజాల కార్తీక్, రామకృష్ణ, సుమశ్రీ, నాంపల్లి భాగ్యమ్మ, పందుల సైదులు, దువ్వ గీత, ఎం.ప్రగతి, కే ఎన్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# నూతనంగా విచ్చేసిన తాసిల్దార్ కు సన్మానం

**పెన్ పహాడ్,ఏప్రిల్ 13,మన సాక్షి:**



పెన్ పహాడ్ మండలానికి నూతనంగా విచ్చేసిన తాసిల్దార్ రాజశేఖర్ రెడ్డి నీ పెన్ పహాడ్ కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ఎన్ ఎస్ యు ఐ మండల అధ్యక్షులు పిన్నమనేని సందీప్ శల్వాలతో ఘనంగా సన్మానించినారు. ఈ కార్యక్రమంలో ఆర్తీ సతీష్, జడ అభినవ్, తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను తప్పనిసరిగా సందర్శించాలి

**- జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్**

**నల్లగొండ,ఏప్రిల్ 13,మన సాక్షి:**



ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం కలెక్టర్ చంద్రశేఖర్ తన కార్యాలయంలోని సమావేశ మందిరంలో ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు. అనంతరం జిల్లా అధికారులతో నిర్వహించిన సమీక్ష సందర్భంగా రబి ధాన్యం సేకరణ పై మాట్లాడుతూ రబీ ధాన్యం కొనుగోలు ప్రక్రియ ప్రారంభమైన నేపథ్యంలో అన్ని మండలాల్లో అధికారులు క్రమం తప్పకుండా ఫీల్డ్ విజిట్ చేయాలని సూచించారు. రైతులకు ఎలాంటి నష్టం కలగకుండా చూడాలని, ధాన్యం అన్లోడింగ్ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని తెలిపారు. రైతులను ఇబ్బంది పెట్టే ఎవరిపైనా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని అన్నారు.హాస్టల్ల తనిఖీలలో భాగంగా ఎం ఎస్ ఓ లు ఆర్‌సీవోలు, ప్రిన్సిపాళ్ల ఆయా విభాగాల నుండి నివేదికలను త్వరగా సమర్పించాలని ఆదేశించారు. గ్రామపంచాయతీల పరిధిలో ఉన్న కుక్కల సంఖ్యపై సమాచారంసేకరించాలని ,ఫీమేల్, మేల్ కుక్కల వివరాలను ప్రత్యేక ఫార్మాట్‌లో సేకరించి పంపాలని, గ్రామపంచాయతీ ద్వారా డిపివో, మున్సిపల్ కమిషనర్లకు పంపించాలని సూచించారు. ప్రజాపాలన–ప్రగతి ప్రణాళిక లో భాగంగా ఈనెల 13 నుండి 18 వరకు నిర్వహిస్తున్న అరైవ్ అలైవ్ కార్యక్రమం సందర్భంగా రోడ్డు భద్రతపై ప్రత్యేక దృష్టి సారిస్తూ, ఏప్రిల్ 15 నుంచి కలెక్టరేట్ సిబ్బంది తప్పనిసరిగా హెల్మెట్ ధరించి కార్యాలయానికి రావాలని ఆదేశించారు. హెల్మెట్ లేకుండా వచ్చిన వారికి కార్యాలయంలో ప్రవేశం ఉండదని తెలిపారు.

కార్లలో వచ్చే వారు తప్పనిసరిగా సీటు బెల్ట్ ధరించాలని ఆదేశించారు.జిల్లాలోని ప్రైవేట్,ప్రభుత్వ పాఠశాలల వద్ద రోడ్డు భద్రత చర్యలు చేపట్టాలని సూచించారు. పాఠశాలల ముందు జీబ్రా క్రాసింగ్ లైన్లు ఏర్పాటు చేయాలని, ట్రాఫిక్ కూడళ్ల వద్ద జీబ్రా లైన్లు, ట్రాఫిక్ నిబంధనల సూచికలు ఏర్పాటు చేయాలని తెలిపారు.ముఖ్యంగా ప్రమాదాలు జరిగే క్రిటికల్ పాయింట్ల వద్ద లైనింగ్ పనులు 3 నుంచి 4 రోజుల్లో పూర్తి చేయాలనిఆదేశించారు.జిల్లాలో 8 ప్రమాదకర ప్రాంతాలను గుర్తించి అక్కడ వార్నింగ్ సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలని, ఈ పనిని ఒక నెలలో పూర్తి చేయాలని సూచించారు.సోమవారం రెవెన్యూ శాఖకు 71 ఇతర శాఖలకు 55 ఫిర్యాదులు వచ్చాయి.ఈ సమావేశంలో రెవిన్యూ అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ వై. అశోక్ రెడ్డి, చండూర్ ఆర్డీవో శ్రీదేవి, దేవరకొండ ఆర్ డి ఓ రమణారెడ్డి, జిల్లా అధికారులు ఉన్నారు.

# లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ

**తుంగతుర్తి,ఏప్రిల్ 13, మన సాక్షి:**



తుంగతుర్తి నియోజకవర్గం పరిధిలోని తుంగతుర్తి. తిరుమలగిరి. జాజిరెడ్డిగూడెం. మద్దిరాల నూతనకల్ పలు మండలాల కళ్యాణ లక్ష్మి చెక్కులను ఎమ్మెల్యేక్యాంపు కార్యాలయంలో పంపిణీ చేయడం జరిగింది అన్నారు. శాసనసభ్యులు మందుల సామెల్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా కల్యాణ లక్ష్మి చెక్కులను ప్రతి మండలంలోని మహిళలు నూతనంగా పెళ్లి చేసుకున్న వారికి ఒక లక్ష 116 రూపాయల చెక్కులను పంపిణీ చేశారు. తుంగతుర్తి మండలానికి 88 చెక్కులు తిరుమలగిరి మండలంలో 67 చెక్కులు పంపిణీ. జాజిరెడ్డిగూడెం మండలంలో 32 చెక్కులు. మద్దిరాల మండలంలో 34 చెక్కులు నూతనకల్ మండలంలో 44 చేతులు పంపిణీ చేశారు మొత్తం 265 మందికి కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. మొత్తం చెక్కుల వివరాలు రెండు కోట్ల 65 లక్షల 30.740 రూపాయల చెక్కులను పంపిణీ చేశామన్నారు. గతంలో నియోజకవర్గంలో 44 లక్షల రూపాయల చెక్కులను పంపిణీ చేశామన్నారు. ఈ కార్యక్రమంలో పలు మండలాల తాసిల్దారులు శ్రీనివాస్ రెడ్డి. దయానందం పలు మండలాల ప్రజా ప్రతినిధులు రాష్ట్ర రైతు కమిటీ సభ్యులు చెవిటి వెంకన్న యాదవ్ మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న పలు మండలాల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దొంగలు గోవర్ధన్. ముక్కాల అవిలమల్లు సత్తయ్య పలు గ్రామాల సర్పంచులు మాజీ సర్పంచులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పలు మండలాల లబ్ధిదారులు కళ్యాణ లక్ష్మి చెక్కులను తీసుకున్న మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వివో పై అధ్యక్షురాలు దాడి.. పోలీసులకు ఫిర్యాదు..!

**చివ్వెంల,ఏప్రిల్ 13,మన సాక్షి:**

సమ భావన సంఘం వివోఏ పై సమ భావన సంఘం అధ్యక్షురాలు దాడికి పాల్పడిన సంఘటన సోమవారం చివ్వెంల మండలం గుంజలూరు గ్రామపంచాయతీలో చోటుచేసుకుంది.బాధితురాలు గన్న మయూరి పోలీసులకు ఫిర్యాదు చేసిన వివరాల ప్రకారం... సోమవారం గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామానికి చెందిన ఎచర్ల ముత్యాలమ్మ సంఘానికి సంబంధించిన లెక్కలు చూస్తుండగా సంఘం అధ్యక్షురాలు తోటి సభ్యులు గ్రామపంచాయతీ వద్దకు వచ్చి తనతో గొడవకు దిగినట్లు పేర్కొన్నారు. ఈ విషయమై ఇద్దరి మధ్య వివాదం పెరగడంతో సంఘబంధం అధ్యక్షురాలు అసభ్య పదజాలంతో దూషిస్తూ మా పై దాడి చేసిందని ఫిర్యాదులో పేర్కొన్నారు. అకారణంగా తనపై దాడి చేసి వివో ఏ గ తొలగిస్తానని బెదిరిస్తున్న అధ్యక్షురలు పై తగు చర్యలు తీసుకోవాలని స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశారు.

# బ్యాటరీల దొంగల ముఠా అరెస్ట్..!

**నేరేడుచర్ల, ఏప్రిల్ 13,మన సాక్షి:**

నేరేడుచర్ల మండలం పరిధిలో రాత్రి సమయంలో చిల్లపల్లి గ్రామ శివారులో గల డాంబర్ మిక్చర్ మిల్లు నందు జనరేటర్ రూములో మరియు అక్కడ పార్కు చేసి ఉన్న మిల్లు యొక్క టిప్పర్ కు గల మూడు బ్యాటరీలను గుర్తుతెలియని దొంగలు దొంగిలించినారని అట్టి మిల్లులో వాచ్మెన్ గా పనిచేస్తున్న మాతంగి సైదులు దరఖాస్తు ఇవ్వగా నాలుగు రోజుల క్రితంకేసు నమోదు చేయనైనది.ఉదయం 11-00 గంటల సమయంలో రామగిరి వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా మిర్యాలగూడ మండలం రాయిని పాలెం గ్రామానికి చెందిన చెరుకూరి శివయ్య, వయసు 26 సంవత్సరాలు, కంచుగంటి కార్తీక్, వయసు 25 సంవత్సరాలు, పంట మూల జానయ్య, వయసు 24 సంవత్సరాలు ముగ్గురు వారు డాంబర్ మిల్లులో దొంగిలించిన మూడు బ్యాటరీలను ఆటోలో వేసుకొని నేరేడుచర్లలో అమ్మటానికి వెళ్తుండగా, నేరేడుచర్ల ఎస్ఐ అట్టి ముగ్గురిని పట్టుబడి చేసి దొంగిలించిన మూడు బ్యాటరీలను స్వాధీనం చేసుకొని దొంగతనానికి ఉపయోగించిన ఆటోని సీజ్ చేయనైనది, వారు దొంగిలించిన బ్యాటరీల యొక్క విలువ సుమారు 45 వేల రూపాయలు గా కలదు, అట్టి ముగ్గురు నేరస్థులను రిమాండ్ నిమిత్తం కోర్టు నందు హాజరు పరిచారు.

# కొనుగోలు కేంద్రాలను సక్రమంగా నిర్వహించాలి

**- జిల్లా సివిల్ సప్లై అధికారి ఉప్పల శ్రీధర్ రెడ్డి**

**పెన్ పహాడ్,ఏప్రిల్ 13,మన సాక్షి:**



ధాన్యం కొనుగోలు కేంద్రాలను నిర్వాహకులు సక్రమంగా నిర్వహించాలని సూర్యాపేట జిల్లా సివిల్ సప్లై అధికారి , మండల స్పెషల్ ఆఫీసర్ ఉప్పల శ్రీధర్ రెడ్డిఅన్నారు. సోమవారం మండల పరిధిలోని అనంతారంలో నారాయణ గూడెం పిఎసిఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎంపీడీవో జానయ్య తో కలిసి ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసినారు. ఈ సందర్భంగా శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ రైతులు తీసుకువచ్చే దాన్యం వివరాలను క్రమ పద్ధతిలో రిజిస్టర్లు నమోదు చేయాలని వారు సూచించారు. 17% లోపు తేమ ఉన్న ధాన్యానికి వెంటనే కాంటాలు వేయాలని నిర్వాహకులను ఆదేశించినారు. అకాల వర్షాలు పడే అవకాశం ఉన్నందున కల్లాలలో ఉన్న ధాన్యాన్ని త్వరగతిన కాంటాలు పూర్తి చేయాలని సూచించారు. అకాల వర్షాలు పడే అవకాశం ఉన్నందున టార్పాలిన్ పట్టాలు ఏర్పాటు చేయాలని, తాగునీరు, నీడ సౌకర్యం కల్పించాలని, కాంటాలు పూర్తయిన ధాన్యాన్ని వెంటనే రవాణా చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సి ఈ ఓ సైదులు, పంచాయతీ కార్యదర్శి సోమయ్య, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్ సేఫ్టీ అవేర్నెస్ ట్రీ" అవగాహన కార్యక్రమం ప్రారంభం

**నల్లగొండ,ఏప్రిల్ 13,మన సాక్షి**



సోమవారం క్లాక్ టవర్ సెంటర్లో రవాణా శాఖ ఆధ్వర్యంలో ప్రజా పాలన– ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న రోడ్డు సేఫ్టీ అవగాహన కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్ సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించాలని సూచించారు.జీవితం విలువైనది అనే సందేశంతో రోడ్డు సేఫ్టీ వృక్షాన్ని ప్రతీకగా చూపిస్తూ, మనిషి జీవితాన్ని రక్షించుకోవడం ఎంత ముఖ్యమో వివరిస్తూ అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ బాధ్యతతో వ్యవహరిస్తేనే రోడ్డు ప్రమాదాలను తగ్గించవచ్చని తెలిపారు. హెల్మెట్ ధరించినప్పుడు ప్రమాదం జరిగినా ఎలా రక్షణ లభిస్తుందో, హెల్మెట్ లేకుండా ప్రయాణిస్తే ఎలాంటి ప్రమాదకర పరిస్థితులు ఎదురవుతాయో ప్రదర్శన ద్వారా ప్రజలకు స్పష్టంగా వివరించారు. ఈ కార్యక్రమంలో రవాణా శాఖ డిప్యూటీ కమిషనర్ వాణి, డి టి ఓ లావణ్య ,వన్ టౌన్ సిఐ రాజశేఖర్ రెడ్డి,మోటారు ఇన్స్పెక్టర్లు కొండయ్య ,మల్లికార్జున్, భాస్కర్ రెడ్డి ,ఉషశ్రీ ,సోనిప్రియ, చిరంజీవి, గోపీనాథ్, నరేందర్ రెడ్డి, రవి పాల్గొన్నారు.

# ఘనంగా సామాజిక విప్లవకారుల జయంతి ఉత్సవాలు


**నల్గొండ, ఏప్రిల్ 13, మన సాక్షి:**



సామాజిక విప్లవకారులు మహాత్మా జ్యోతిబా ఫులే, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ మరియు బాబు జగ్జీవన్ రామ్ ల జయంతి వేడుకలను సోమవారం నాగార్జున ప్రభుత్వ కళాశాలలో స్టాఫ్ క్లబ్ మరియు ఎన్ ఎస్ ఎస్ ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా.పరంగి రవి కుమార్ మాట్లాడుతూ, ఈ ముగ్గురు మహనీయులు కేవలం ఒక వర్గానికో, కులానికో పరిమితం కాదని, వారు యావత్ భారతదేశానికి గర్వకారణమని కొనియాడారు.పరీక్షల నియంత్రణాధికారి డా. ది. మునిస్వామి మాట్లాడుతూ "చదువుతోనే సాధికారత సాధ్యమని నమ్మిన ఈ ముగ్గురి ఆలోచనలను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలి" అని అన్నారు.అనంతరం మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో స్టాఫ్ క్లబ్ కార్యదర్శి సిహెచ్. సుధాకర్, విద్యాత్మిక సమన్వయకర్త బత్తిని నాగరాజు, తెలుగుశాఖ అధ్యక్షులు డా. వెల్దండి శ్రీధర్,మహిళా సాధికారికత విభాగం అధ్యక్షులు డా. జి. భాగ్యలక్ష్మి, రాజనీతి శాస్త్ర విభాగం అధ్యక్షులు డా. ఎ. మల్లేశం, అధ్యాపకులు డా. భట్టు కిరీటం, డా. అనిల్ బొజ్జ, డా. అనిల్ అబ్రహం, కోటయ్య, శంకర్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# మండలం నుండి ప్రతి గ్రామానికి డబల్ రోడ్డు సౌకర్యం

**తుంగతుర్తి,ఏప్రిల్ 13, మన సాక్షి:**



తుంగతుర్తి నియోజకవర్గం పరిధిలోనినాగారం మండలంలోని పస్తాల గ్రామంలో జరిగిన రోడ్డు ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా గ్రామంలోని ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అభివృద్ధికి కృషి జరుగుతున్నది గత పాలకుల నిర్లక్ష్యంతో ఈ గ్రామానికి నాగారం తుంగతుర్తి మెయిన్ రోడ్డు నుండి గ్రామం ఊళ్ల నుండి వెళుతున్నబీటీ రోడ్డును డబల్ రోడ్డు గా పస్తాలనుండి వెలిశాల వరకు బీ టీ.రోడ్డును సాంక్షన్ చేయడం జరిగిందన్నారు. ఈ రోడ్డు ప్రారంభం, గ్రామస్తులకు మరింత సౌకర్యాన్ని అందించడమే కాకుండా, అభివృద్ధి పనులకు కొత్త దిశను నిర్దేశించనుంది. మండలంలో గ్రామ అభివృద్ధికి ఈ విధమైన కార్యక్రమాలు చాలా అవసరమవుతున్నాయి.వివరాలకోసం స్థానిక నాయకులు,ప్రజలు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ కార్యక్రమానికి అహ్వానం అందించినందుకు వారందరికి ప్రాధమికంగా ధన్యవాదాలు తెలిపి, ఈ తరహా కార్యక్రమాలు కొనసాగించాలని ముఖ్య అతిథి సూచించారు.

# మోడల్ స్కూల్ విద్యార్థులు 95 శాతం ఉత్తీర్ణత

**తుంగతుర్తి,ఏప్రిల్ 13, మన సాక్షి:**




తుంగతుర్తి నియోజకవర్గం పరిధిలోని తిరుమలగిరి మండలంలోని అనంతరం గ్రామంలోని తెలంగాణ రాష్ట్ర ఇంటర్మీడియట్ మొదటి,ద్వితీయ సంవత్సర పరీక్షలో తెలంగాణ రాష్ట్ర మోడల్ స్కూల్ అనంతరం విద్యార్థులు 95 శాతం ఉత్తీర్ణత సాధించి ప్రభంజనం సృష్టించారు. వీరితో ద్వితీయ సంవత్సర విద్యార్థులు ఎంపీపీ డి.భార్గవి 942 బై 1000 ఎం అక్షయ 935 బై 1000 అదేవిధంగా బైపిసి కె లక్ష్మి 9 29 బై 1000 ఏ సిరి 924 బై 1000 సీ ఈ.సీ పరిధి ఎం స్పందన 811/0 ఎ మనీషా 794 బై 1000 ఫస్ట్ ఇయర్ ఎంపీపీ 434/470 బి రామ్ చరణ్ 431/470 బైపిసి డిగ్రీ ఎస్టీ హత్య 39 బై 440 సిహెచ్ ప్రవర్ష 388/440 సి ఈ.సి డిగ్రీ సిహెచ్ వైష్ణవి 443 బై 500 కె నక్షత్రం 790/500 మార్కులతో మండల టాపర్లుగా నిలిచారు.ఈ సందర్భంగా ప్రతిభ కనబరిచిన విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పెద్దకోట సంజీవ్ కుమార్ మరియు ఉపాధ్యాయులు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ సంజీవ్ కుమార్ మాట్లాడుతూ ఎంతమంది ఫలితాలు సాధించేందుకు కృషి చేసిన ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు అభినందనలతో కూడా మంచి ఫలితాలను సాధించిన ఉన్నత శిఖరాలను అధిరోహించిన విద్యార్థులను అభినందించారు.ఈ కార్యక్రమంలో అనంతరం పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులు పలువురు గ్రామస్తులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సరస్వతి విద్యా మందిర్‌లో మల్టీపర్పస్ హాల్ ప్రారంభం

**శేరిలింగంపల్లి,ఏప్రిల్ 13,మన సాక్షి:**



చందానగర్ డివిజన్ పరిధిలోని చందానగర్‌లో గల సరస్వతి విద్యా మందిర్ పాఠశాలలోనూతనంగా నిర్మించిన మల్టీపర్పస్ హాల్‌ను ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ ముఖ్య అతిథిగా పాల్గొని మాజీ కార్పొరేటర్లు మంజుల రఘునాథ్ రెడ్డి ,నార్నె శ్రీనివాసరావు , లయన్స్ క్లబ్ సభ్యుడు ఘట్టమనేని బాబురావులతో కలిసి ప్రారంభించారు. సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ ఆధునిక విద్యా విధానంలో స్మార్ట్ టెక్నాలజీతో కూడిన తరగతి గదులు అవసరమని పేర్కొన్నారు. విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తున్న పాఠశాల యాజమాన్యాన్ని అభినందించారు. సరస్వతి శిశు మందిరాలు భారతీయ సంస్కృతి, సంప్రదాయాలకు నిలయాలని అన్నారు.హాల్ నిర్మాణానికి విరాళాలు అందించిన దాతలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల నిర్వాహకులు, నాయకులు, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర సమరయోధుడి భూమికి విముక్తి

**రామసముద్రం,ఏప్రిల్ 13 ,మన సాక్షి:**



అన్నమయ్య జిల్లా రామసముద్రం మండలం ఎలవనెల్లూరు గ్రామ పరిధిలోని స్వాతంత్ర సమరయోధులు శ్రీనివాసరావు వారసులకు సంబంధించిన భూమికి ఎట్టకేలకు విముక్తి లభించింది. రిజిస్ట్రేషన్ చట్టం 1908లోని సెక్షన్ 22(ఎ ) కింద నిషేధిత ఆస్తుల జాబితాలో ఉన్న ఈ భూమిని ఆ జాబితా నుండి తొలగిస్తూ జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. రామసముద్రం కర్నాల వీధికి చెందిన స్వాతంత్ర సమరయోధుడు దివంగత శ్రీనివాసరావు కుమారుడు సి. సీతారామయ్యకు ఎలవనెల్లూరు గ్రామంలోని సర్వే నంబర్ 100/1ఎ లో 5. ఎకరాలు, సర్వే నంబర్ 100/2లో 1.06 ఎకరాల భూమి ఉంది. అయితే, సాంకేతిక కారణాల వల్ల ఈ మొత్తం 6.06 ఎకరాల భూమి గతంలో నిషేధిత ఆస్తుల జాబితా (22-ఎ )లో చేర్చబడింది. దీనిపై బాధితుడు సీతారామయ్య 2022లో ఆన్‌లైన్ ద్వారా జిల్లా యంత్రాంగానికి దరఖాస్తు చేసుకోగా బాధితుడి అభ్యర్థనపై స్పందించిన జిల్లా కలెక్టర్, క్షేత్రస్థాయిలో విచారణ జరపాలని అధికారులను ఆదేశించారు. దీనిపై రామసముద్రం తహసీల్దార్ మహ్మద్ అజారుద్దీన్ , మదనపల్లె సబ్ కలెక్టర్ సమగ్ర విచారణ జరిపి నివేదికలను సమర్పించారు. ప్రభుత్వ ఉత్తర్వులు జి ఓ 279 ఆధారంగా, ఈ భూమిపై నిషేధం కొనసాగించాల్సిన అవసరం లేదని జిల్లా స్థాయి కమిటీ సిఫార్సు చేసింది.?ఈ సిఫార్సులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్, సదరు భూమిని నిషేధిత జాబితా నుండి తొలగిస్తూ తుది ఆదేశాలు జారీ చేశారు. దీంతో దశాబ్దాలుగా నలుగుతున్న భూ సమస్య పరిష్కారం కావడమే కాకుండా,స్వాతంత్ర సమరయోధుల కుటుంబానికి న్యాయం చేకూరిందని స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# వైసీపీ నాయకులు రెడ్డి శేఖర్ నూతన గృహప్రవేశం

**రామసముద్రం,ఏప్రిల్ 13,మన సాక్షి:**



రామసముద్రం మండలంలోని ఆర్ నడింపల్లె గ్రామ పంచాయతీ ఎగువ బొంపల్లె గ్రామానికి చెందిన కన్నెమడుగు పార్వతమ్మ, నరసింహనాయుడు వీరి తనయుడు రెడ్డిశేఖర్ నాయుడు నూతన గృహప్రవేశానికి వైసీపీ మండల పార్టీ అధ్యక్షులు కేశవరెడ్డి హాజరయ్యారు.ఈ గృహప్రవేశ వేడుకలకు విచ్చేసి ఫల, పుష్ప తాంబులాదులు స్వీకరించారు. ఈ నూతన గృహప్రవేశానికి విచ్చేసిన కేశవరెడ్డి, వైసీపీ యూత్ అధ్యక్షులు దర్శన్ గౌడ్ మండల వైసీపీ మైనారిటీ అధ్యక్షులు సర్దార్ బాషా, మండలవైసీపీ పార్టీ బిసి అధ్యక్షులు రెడ్డి వీరేగౌడ్, ఆర్. నడింపల్లె ఎంపిటీసీ రెడ్డిశేఖర్, గుండ్లపల్లె వేణుగోపాల్ రెడ్డి, కమతం పల్లె విజయారెడ్డి, చాకల సుబ్రహ్మణ్యం, షమి తదితరులు హాజరయ్యారు.

# అగ్నిమాపక వారోత్సవాల పోస్టర్ ఆవిష్కరణ

**నాచారం,ఏప్రిల్ 13,మన సాక్షి:**



అగ్నిమాపక వారోత్సవాలను పురస్కరించుకొని ఉస్మానియా యూనివర్సిటీ లో అగ్నిమాపక వారోత్సవాల పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఓయూ వీసీ ప్రొఫెసర్ కుమార్ అగ్నిమాపక సిబ్బందితో కలిసి వారోత్సవాల పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విసి కుమార్ మాట్లాడుతూ అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన ఎంతో అవసరం అని అన్నారు. వారోత్సవాలలో భాగంగా అగ్నిమాపక సిబ్బంది సహకారంతో యూనివర్సిటీ లో మాక్ డ్రిల్ నిర్వహిస్తామని తెలిపారు.ఈ సందర్భంగా డీఎఫ్ఓ శ్రీదాస్ మాట్లాడుతూ ఈ నెల 14వ తేదీ నుంచి 20వ తేదీ వరకు అగ్నిమాపక వారోత్సవాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా అగ్నిప్రమాదాలపై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని వారు అన్నారు. వేసవిలో అగ్నిప్రమాదాలు సంభవించే ప్రమాదం ఎక్కువగా ఉంటుందని ప్రజలు ప్రమాద నివారణకు తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మౌలాలి అగ్నిమాపక కేంద్రాధికారి రామకృష్ణ రెడ్డి, సికింద్రాబాద్ అగ్నిమాపక కేంద్రాధికారి, శంకర్, అగ్నిమాపక కేంద్రం మౌలాలి లీడింగ్ ఫైర్ ఫైటర్స్ గోవిందు, సాయి కిరణ్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.ద

# ప్రతి ఒక్కరూ బాధ్యతతో ప్రవర్తిస్తేనే ప్రమాదాలు తగ్గించవచ్చు


**గోదావరిఖని,ఏప్రిల్ 13,మన సాక్షి:**




ప్రతి ఒక్కరూ బాధ్యతతో ప్రవర్తిస్తే ప్రమాదాలు తగ్గించి,సురక్షిత రోడ్డు ప్రమాద రహిత సమాజాన్ని నిర్మించవచ్చని పెద్దపెల్లి డిసిపి రామ్ రెడ్డి తెలిపారు. ఈ మేరకు సోమవారం స్థానిక ఇందిరా నగర్ లో అరైవ్ లైవ్ కార్యక్రమంలో భాగంగా గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి ఆధ్వర్యంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి డిసిపి బి రామ్ రెడ్డి, రామగుండం మేయర్ మహంకాళి స్వామి, గోదావరిఖని ఎసిపి ఎం రమేష్ లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణం డ్రైవర్ల నిర్లక్ష్యమేనని తెలిపారు. ర్యాష్ డ్రైవింగ్, హెల్మెట్ లేకుండా బైక్ నడపడం, సీట్ బెల్ట్ ధరించకపోవడం, మద్యం సేవించి డ్రైవింగ్ చేయడం, సెల్‌ఫోన్ ఉపయోగించడం వంటి చర్యలు ప్రమాదాలకు దారి తీస్తున్నాయన్నారు. అందరూ కలిసి పనిచేస్తేనే ప్రమాదాలను తగ్గించవచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వన్‌టౌన్ సీఐ ఇంద్రసేనారెడ్డి, ఎస్ఐ అనూష, బ్లూ క్లోట్స్, పెట్రో కార్ సిబ్బంది, స్థానిక ప్రజా ప్రతినిధులు, ప్రజలు, యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# బోయకొండ గంగమ్మ ఆలయ విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం

**రామసముద్రం ఏప్రిల్ 13,మన సాక్షి:**



అన్నమయ్య జిల్లా గంగమ్మ తల్లి చల్లని చూపులతో ప్రజలంతా సుఖసంతోషాలతో తులతుగాలని మదనపల్లె వైయస్సార్ సిపి సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ ఆకాంక్షించారు. మదనపల్లె మండలం కొత్తవారిపల్లె మాజీ సర్పంచ్ మహేష్, వైయస్సార్ సిపి గ్రామ యువజన విభాగం అధ్యక్షుడు సహదేవ ఆత్మీయ ఆహ్వానం మేరకు కొత్తవారిపల్లె గ్రామ పంచాయతీ పరిధిలోని చిలకవారిపల్లెలో నూతనంగా నిర్మించిన శ్రీ బోయకొండ గంగమ్మ అమ్మవారి ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవానికి మదనపల్లె వైయస్సార్ సిపి సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ హజరైనారు. ఈ సందర్భంగా వైయస్సార్ సిపి నాయకులు, గ్రామస్థులు నిస్సార్ అహమ్మద్ కు ఘనంగా స్వాగతం పలికారు.అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాలలో నిస్సార్ అహమ్మద్ పాల్గొన్నారు. గోపూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. పూజా కార్యక్రమాల అనంతరం భక్తులకు అన్నదానం నిర్వహించారు. అనంతరం నిస్సార్ అహమ్మద్ మాట్లాడుతూ సమాజంలో ఆధ్యాత్మికత మరియు శాంతి నెలకొనడానికి ప్రార్థనా స్థలాలు, ఆలయాలు ఎంతో దోహదం చేస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మహేష్, రాష్ట్ర మేధావుల ఫోరం కార్యదర్శి వివిఎస్.రెడ్డి, ధర్మకర్త సహదేవ, గ్రామస్తులు బలరాం , సురేష్, శివ, నరసింహా రెడ్డి, జయరాం, శేఖర్ నాయకులు మాజీ కౌన్సిలర్ ఈశ్వర్ నాయక్, గ్రానైట్ మహేష్, చిప్పిలి మల్లికార్జున రెడ్డి, వడిగల శ్రీకాంత్ రెడ్డి, మాలెపాడు చలపతి, భాను, మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

# భట్రాజులు అన్ని రంగాల్లో చైతన్యవంతులు కావాలి

**కుత్బుల్లాపూర్,ఏప్రిల్ 13,మన సాక్షి:**






కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో సూరారం లోని కృషి హై స్కూల్ లో రాష్ట్రంలోని భట్రాజు కులస్తులు అన్ని రంగాలలో చైతన్యవంతులు కావాలని ఆ దిశగా ముందడుగు వేద్దామని ఆ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి బొల్లేపల్లి సీతా రామరాజు పిలుపునిచ్చారు. మేడ్చల్ జిల్లా (పడమర) శాఖ సర్వసభ్య సమావేశం - ఎన్నికలు నియోజకవర్గ పరిది సూరారం లోని కృషి హై స్కూల్ లో జిల్లా అధ్యక్షుడు కూరపాటి కరుణాకర్ రాజు అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన తోపాటు ఎన్నికల అధికారిగా వ్యాసభట్టు బాలరాజు,పరిశీలకులు గా ఇండివర్ రాజు,దశరథ దురేందర్ రాజు లు వ్యవహరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పండిత విద్వాంసులుగా పేరున్న తమ కులస్తులపై కొంతమంది అజ్ఞానులు అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని దీనిపై రాష్ట్ర వ్యాప్తంగా కులస్తులందరూ ఏకమై న్యాయం జరిగే వరకు పోరాడుదామని వ్యాఖ్యానించారు. నూతనంగా ఎన్నికైన మేడ్చల్ జిల్లా భట్రాజు సంఘ సభ్యులచే ప్రమాణ స్వీకారం చేయించిన అనంతరం నూతన కమిటీ సభ్యులను శాలువాతో సన్మానించి అభినందించారు. వరుసగా ఏకగ్రీవంగా మూడోవ సారి జిల్లా అధ్యక్షులు గా నియమితులైన కూరపాటి కరుణాకర్ రాజు మాట్లాడుతూ భట్రాజు ఫెడరేషన్ కు రాష్ట్ర ప్రభుత్వం నిధులు కేటాయించి వ్యక్తిగత రుణాలివ్వాలని,పాలక మండలి ఏర్పాటు చేయాలని,తమ కులస్తులు పై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్న వారిపై శిక్షించే విధంగా బీసీ అట్రాసిటీ చట్టం తెలంగాణ రాష్ట్రం తేవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర సంఘం సాహితి కార్యదర్శి చక్రాల రేవతినంద్ భట్,మహిళా సంఘం ప్రధాన కార్యదర్శి ప్రతికంఠం సావిత్రి,తదితరులు పాల్గొన్నారు.

**మేడ్చల్ జిల్లా పడమర శాఖ నూతన కార్యవర్గం:**

అధ్యక్షులుగా కూరపాటి కరుణాకర్ రాజు,కార్యనిర్వాహక అధ్యక్షులుగా కాంచనపల్లి శ్రీకాంత్ రాజు,ప్రధాన కార్యదర్శిగా లోలబట్టు కృష్ణంరాజు, ఉపాధ్యక్షులుగా తంగెళ్ల రాధాకృష్ణ భట్, వి. వి. రాఘవరాజు, కేశిపెద్ది వెంకటేశ్వరరాజు,వేమరాజు శేషంరాజు, బాహటం కృష్ణార్జున రాజు,సంయుక్త కార్యదర్శులుగా కూరపాటి శ్రీ రామరాజు (రాజు శ్రీరామ్),మొగసాటి సుధీర్ కుమార్ రాజు,వీణా వీరంరాజు,పైడికొండల జనార్దన్ రాజు,కోశాధికారిగా చక్రహరి శ్రీనివాస రాజు, కార్యనిర్వాహక కార్యదర్శి గా పోరంకి శ్యాంప్రసాద్ రాజు,ప్రచార కార్యదర్శులుగా సరస్వతి నరేందర్ రాజు,బట్టు ప్రవీణ్ రాజు,క్రీడా కార్యదర్శిగా ఉదయభాను రామకృష్ణ రాజు,సాంస్కృతిక కార్యదర్శిగా ఉడుమూడి మధువర్మ,తో పాటు కార్యవర్గ సభ్యులుగా ఉడుమూడి సత్యవాణి, మరి కొందరు సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఎన్నికల పరిశీలకులు ధ్రువీకరించారు.

# ఇంటర్ ఫలితాల్లో చైతన్య విద్యానికేతన్ పూర్వ విద్యార్థుల హవా..!




**కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 13,మన సాక్షి:**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో వెలువడిన ఇంటర్ ఫలితాలలో చైతన్య విద్యా నికేతన్ పాఠశాల పూర్వ విద్యార్థులు శ్వేత కుమారి (496/500),రిషిత (464/470) రాష్ట్ర స్థాయిలో స్టేట్ మొదటి ర్యాంక్ సాధించి, పాఠశాలకి, కళాశాలకి, తల్లిదండ్రులకి గౌరవాన్ని దక్కించారు. గతంలో పాఠశాల స్థాయిలో మా ఉపాధ్యాయులు అందించిన ప్రోత్సాహంతో ఈ విజయం సాధించామని మరిన్ని విజయాలు సాధిస్తామని విద్యార్థులు ఆత్మవిశ్వాసం ప్రకటించారు. అత్యధిక మార్కులు (496/500) సాధించిన వి. రిషిత చైతన్య విద్యానికేతన్ పాఠశాల ఛైర్మెన్ డా॥శివరాత్రి యాదగిరి,డైరెక్టర్ మంగదేవి ఉపాధ్యాయుల సమక్షంలో ఘనంగా సత్కరించి అభినందించారు మున్నుముందు మంచి ర్యాంకులతో భవిష్యత్తు బాగుండాలని ఆశీర్వాదించారు.

# తహసిల్దార్ కార్యాలయం ముందు గ్రామస్థుల నిరసన

**రామసముద్రం,ఏప్రిల్ 13,మన సాక్షి:**



అన్నమయ్య జిల్లా రామసముద్రం మండలం మాలేనత్తం పంచాయతి ఎరపశెట్టి పల్లె గ్రామంలోని సర్వే నంబర్ 6/4 లోని 4.11 సెంట్ల ప్రభుత్వ భూమిని ఓ భూస్వామి దురాక్రమణ చేశాడని ,ఇందులో కొందరు రెవిన్యూ సిబ్బంది ప్రమేయం ఉందని,దీనిని నిరసిస్తూ ఎర్రపశెట్టి పల్లె దళితులు సోమవారం తహసిల్దార్ కార్యాలయం ముందు నిరసన తెలిపారు.ఈ సందర్భంగా వారు తహసిల్దార్ మహ్మద్ అజరుద్దీన్ వినతిపత్రం అందజేశారు. గ్రామస్థులు మాట్లాడుతూ దురాక్రమణకు గురైన ప్రభుత్వ భూమిని దళితుల ఇళ్ల నిర్మాణం కోసం కేటాయించాలని గతంలో రెవిన్యూ అధికారులకు తెలిపామని,అయితే ఈ భూమి ఇళ్ల నిర్మాణాలకు కేటాయించకపోగా కొందరు రెవిన్యూ సిబ్బంది ఓ భూస్వామికి కట్టబెట్టడానికి పూనుకున్నారని ఆరోపించారు.దురాక్రమణకు గురైన భూమిని వెంటనే స్వాధీనం చేసుకొని ఆ భూమిని ఇళ్ల నిర్మాణం కోసం కేటాయించాలని తహసిల్దార్ కోరారు.దీనిపై స్పందించిన తహశీల్దార్ మహ్మద్ అజారుద్దీన్ దురాక్రమణకు గురైన ప్రభుత్వ భూమికి సంబంధించి విచారణ చేపట్టి తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# ఎస్సై హృషికేశవరెడ్డిని కలిసిన జనసేన నాయకులు

**రామసముద్రం,ఏప్రిల్ 13,మన సాక్షి:**



రామసముద్రం మండలం ఊలపాడు గ్రామ పంచాయతీ నరసాపురం గ్రామానికి చెందిన జనసేన నాయకులు ఎం జి పి వినోద్ మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ కి నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన హృషికేశవరెడ్డి ని సోమవారం శాలువ కప్పి పూలబొకే ఇచ్చి ఘనంగా సన్మానించారు.ఈ సమావేశంలో ఎస్సై వారితో మాట్లాడుతూ మీకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని నేను మాసిబ్బంది మీ సమస్యలు పరిష్కారం చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు ఎం జి పి వినోద్, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

# జయంతి ఉత్సవాల కరపత్రం ఆవిష్కరణ

**కంగ్టి, ఏప్రిల్ 13, మన సాక్షి:**



సంగారెడ్డి కంగ్టి మండల పరిధిలోని తడ్కల్ గ్రామంలో అంబేడ్కర్ జయంతిని పురస్కరించుకుని మంగళవారం సీఐ వెంకట్ రెడ్డి, ఎస్ఐ దుర్గారెడ్డి, సర్పంచ్ సుగుణ మల్లారెడ్డి తో కలిసి ఉత్సవాల కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ జయంతి వేడుకలను గ్రామస్థులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఉత్సవ కమిటీ ప్రతినిధులు భూమయ్య, అంజయ్య, జైపాల్ కోరారు.ఈ కార్యక్రమంలో యువ నాయకుడు కృష్ణారెడ్డి, గ్రామ పాలకవర్గ సభ్యులు, గ్రామ పెద్దలు, యువజన సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సురక్షిత ప్రయాణమే పోలీసుల లక్ష్యం

**కంగ్టి, ఏప్రిల్ 13, మన సాక్షి :**




రోడ్డు ప్రమాదాలను తగ్గించి సురక్షిత ప్రయాణాలను ప్రోత్సాహించాలనే లక్ష్యంతో పోలీసు శాఖ ఆధ్వర్యంలో 'అరైవ్- అలైవ్' కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని సిఐ వెంకట్ రెడ్డి అన్నారు.కంగ్టి మండల తడ్కల్ రైతు వేదికలో సోమవారం రోడ్డు భద్రతపై ఎస్ఐ దుర్గారెడ్డి, సర్పంచ్ సుగుణ మల్లారెడ్డితో కలిసి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ప్రతి పౌరుడు రోడ్డు భద్రత నియమాలు పాటించాలన్నారు.నిర్లక్ష్యం, అతివేగం,అజాగ్రత్తల కారణంగానే రోడ్డు ప్రమాదాలు జరుగుతాయన్నారు. హెల్మెట్ ధరిస్తే అది మీ ప్రాణాలను కాపాడుతుందని గ్రహించాలన్నారు. యువత డ్రంక్ అండ్ డ్రైవ్ దూరంగా ఉండాలన్నారు. ప్రయాణికులను సురక్షితంగా గమ్య స్థానాలకు చేరాలన్నదే పోలీసుల లక్ష్యం అన్నారు.ఈ కార్యక్రమంలో కార్యదర్శి జ్ఞాన్ దేవ్,ఉప సర్పంచ్ సమీర్, గ్రామ పెద్దలు, గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు ,అంగన్వాడి టీచర్లు,ఆశ వర్కర్లు, వివోఏలు, యువజన సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## డా.నందిని సిధారెడ్డికి అక్షర కౌముది సంస్థ ఘన సన్మానం

**మేడ్చల్ మల్కాజిగిరి,ఏప్రిల్ 12, మన సాక్షి:**



డా నందిని సిధా రెడ్డికి అక్షర కౌముది సంస్థ ఆధ్వర్యంలో ఘన సన్మానం.ప్రముఖ కవి, రచయిత, సాహితి వేత్త డా నందిని సిధా రెడ్డికి ఇటీవల అనిమేష రచనకు కేంద్ర సాహిత్య అకాడమి పురస్కార లభించింది.ఈ సందర్భంగా తెలంగాణ ప్రజా కవి, తెలంగాణ సాహిత్య అకాడమి తొలి అధ్యక్షులు డా నందిని సిధా రెడ్డిని, అక్షర కౌముది సంస్థ పక్షాన వారికి శుభాకాంక్షలు తెలియ పరుస్తూ వారిని సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షురాలు తులసి విజయ లక్ష్మీ, వ్యవస్థాపక అధ్యక్షులు డా తులసి వెంకట రమణా చార్యులు, ప్రధాన కార్యదర్శి మూర్తి శ్రీదేవి, కోశాధికారి బచ్చల మాధవి, సభ్యులు ముదిగొండ సంతోష్ కుమార్ శర్మ, రాజీవ్ తదితరులు పాల్గొన్నారు.

## వేతనాలు లేక అవస్థలు పడుతున్న ఫీల్డ్ అసిస్టెంట్లు..!

**జహీరాబాద్, ఏప్రిల్ 13,మనసాక్షి**

జహీరాబాద్ నియోజకవర్గంలో ఉపాధి హామీలో పనిచేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్లకు మూడు నెలలుగా వేతనాలు రాకపోవడంతో అవస్థలుపడుతున్నామని వారు తమ బాధలను వ్యక్తం చేస్తున్నారు. ఈ సంవత్సరం జనవరి నెల నుంచి ఇప్పటివరకు జీతాలు రాకపోవడంతో ఖర్చులు భరించలేకపోతున్నామన్నారు.ఖర్చుల కోసం ఇతరుల వద్దఅప్పులు చేయవలసి వస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వెంటనే తమ వేతనాలు చెల్లించాలని వారు కోరుతున్నారు.

## ఆర్మూర్‌లో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీ.. భారీ జరిమానా

**ఆర్మూర్,ఏప్రిల్ 13,మన సాక్షి:**



ఆర్మూర్ మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై ఆర్మూర్ పట్టణ పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నారు. తాజాగా ఎస్.హెచ్.ఓ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో నలుగురు వ్యక్తులు మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పోలీసులకు పట్టుబడ్డారు.పట్టుబడిన నిందితులను సోమవారం జె.ఎఫ్.సి.ఎం కోర్టులో హాజరుపరచగా,మేజిస్ట్రేట్ సరళ రాణి కేసును విచారించి సంచలన తీర్పునిచ్చారు.నిందితులు నలుగురికి ఒక్కొక్కరికి రూ. 10,000 చొప్పున, మొత్తం రూ. 40,000 భారీ జరిమానా విధిస్తూ ఆదేశాలు జారీ చేశారు.ఈ సందర్భంగా ఆర్మూర్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ వాహనదారులు ఎట్టి పరిస్థితుల్లోనూ మద్యం సేవించి వాహనాలు నడపకూడదని హెచ్చరించారు.ఇలాంటి చర్యలు కేవలం వాహనదారులకే కాకుండా, తోటి ప్రయాణికులకు మరియు పాదచారుల ప్రాణాలకు కూడా ముప్పు కలిగిస్తాయని పేర్కొన్నారు. నూతన మోటార్ వాహన చట్టం ప్రకారం డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో భారీ జరిమానాలతో పాటు జైలు శిక్షలు కూడా కఠినతరం చేశామని, కాబట్టి ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని ఆయన సూచించారు.

## ఉపాధి హామీ కూలీల సంఖ్యను పెంచాలి

**వెల్దండ,ఏప్రిల్ 13,మన సాక్షి:**



ప్రతి గ్రామంలో ఉపాధి హామీ కూలీల సంఖ్యను పెంచేందుకు అధికారులు కృషి చేయాలని నాగర్ కర్నూలు జిల్లా డిఆర్డిఓ చిన్న ఓబులేష్ అన్నారు. కమీషనర్, పంచాయతీ రాజ్ అండ్ రూరల్ డెవలప్మెంట్ అన్ని గ్రామాల్లో 100 మందికి పైగా కూలీలు ఉపాధిహామీ పనికి వచ్చుటకు తీసుకోవలసిన చర్యల గురించి జూమ్ మీటింగ్ తీకుంటున్నారని తెలిపారు . ఈ సందర్భంగా డీఆర్డిఓ వెల్దండ మండలం నుండి జూమ్ మీటింగ్ లో పాల్గొన్నారు. అనంతరం మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ సిబ్బందికి పలు సూచనలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఈసం కృష్ణయ్య, ఏపీవో లక్ష్మణ్ నాయక్, ఎంపీఓ ఈశ్వర్ జి, పంచాయతీ కార్యదర్శులు, ఈజీఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఎంపీడీఓ.. మండల కేంద్రంలోని రైతు వేదికలో కలెక్టర్ ఆదేశాను సారం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా ఈనెల 16న అన్ని శాఖల అధికారులకు, సర్పంచులు, ఉప సర్పంచు మరియు వార్డు సభ్యులకు సమావేశం ఉదయం 10:30 గంటలకు నిర్వహించడం జరుగుతుందని, కావున అందరూ హాజరు కాగలరని ఎంపీడీవో తెలిపారు.

## పేకాట స్థావరంపై పోలీసుల మెరుపు దాడి..!

**ఆర్మూర్,ఏప్రిల్ 13,మన సాక్షి:**



ఆర్మూర్ శివారులోని పెర్కిట్ సమీపంలో గల తిరుమల గార్డెన్లో నిర్వహిస్తున్న పేకాట స్థావరంపై పోలీసులు ఆకస్మిక దాడి చేశారు. ఆదివారం ఉదయం 11 గంటల సమయంలో విశ్వసనీయ సమాచారం మేరకు ఈ దాడులు నిర్వహించినట్లు పోలీసులు తెలిపారు. ఈ తనిఖీల్లో మూడు ముక్కల పేకాట ఆడుతున్న ఆరుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. పట్టుబడిన వారిలో జక్రాన్‌పల్లి మండలం తొర్లికొండ గ్రామానికి చెందిన కళ్ళు వ్యాపారి రత్నగిరి శంకర్ గౌడ్, నిర్మల్ శాస్త్రి నగర్‌కు చెందిన రియల్ ఎస్టేట్ వ్యాపారి సుంకరి మహేష్, నిర్మల్ దివ్యా నగర్‌కు చెందిన మాదారపు అభిలాష్, భైంసా టౌన్ మార్కెట్ ఏరియాకు చెందిన సయ్యద్ ఆసిఫ్ ఉన్నారు. వీరితో పాటు ఆర్మూర్ 25వ వార్డు కౌన్సిలర్ మెడిదల వెంకట గౌడ్ (రవి గౌడ్), భైంసా మున్సిపల్ చైర్ పర్సన్ తుమ్మల దత్తాద్రి కూడా పేకాట ఆడుతూ పోలీసులకు పట్టుబడ్డారు. నిందితుల నుంచి లక్షా 79 వేల 940 రూపాయల నగదుతో పాటు టీఎస్ 09 ఎఫ్ఆర్ 4975 నెంబర్ గల టయోటా ఇటియోస్ వాహనాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పేకాట ఆడుతున్న వారితో పాటు అక్కడ పేకాట స్థావరాన్ని నిర్వహిస్తున్న శ్రీనివాస్ గౌడ్ అనే వ్యక్తిపై కూడా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఇచ్చిన మాట నిలబెట్టుకున్న సర్పంచ్..!

**కొల్చారం, ఏప్రిల్ 13,మన సాక్షి:**



కొల్చారం మండల పరిధిలోని అప్పాజీపల్లి గ్రామ సర్పంచ్ నాయిని వెంకట్ గౌడ్ ఆడపిల్లల భవిష్యత్తుకు బంగారు బాటను వేసేందుకు స్థానిక ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానం మేరకు గ్రామంలో ఆడపిల్ల జన్మించినట్లయితే 5116 రూపాయలు అందజేస్తానని హామీ ఇచ్చారు. సోమవారం శివలింగారి జ్ఞానేశ్వర్ కు కూతురు జన్మించడం తో 5116 రూపాయలు ప్రోత్సాహం అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ నాయిని వెంకట్ గౌడ్ గజినీ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని కోరారు. తన పదవీకాలంలో మహిళలకు మరింత ఆర్థిక భరోసా కల్పిస్తానన్నారు. ఈ కార్యక్రమం లో ఉప సర్పంచ్ చలం నర్సింలు,వార్డ్ సభ్యులు మానేపల్లి సావిత్రి, సదాల యాదగిరి, కదూరి సుశీల,రామాంజం, నర్సింలు, పంచాయతీ కార్యదర్శి పాణింద్ర, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# సింగూరు డ్యామ్ సేఫీ పనుల పై జాప్యం ఎందుకు..!

- **రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ**
- **సింగూరు ప్రాజెక్టు సేఫ్టీ పనుల పరిశీలన**
- **ఇంటిగ్రేటెడ్ పనులను వేగవంతం చేయాలని ఆదేశం**

**అందోలు, ఏప్రిల్ 13,మన సాక్షి:**



సింగూరు డ్యామ్ సేఫ్టీ పనుల్లో వేగం పెంచాలని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సి.దామోదర రాజనర్సింహ ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. సోమవారం మంత్రి సింగూర్ ప్రాజెక్టు వద్ద జరుగుతున్న డ్యామ్ సేఫ్టీ పనులను పరిశీలించారు. మరమ్మత్తు పనులలో జరుగుతున్న జాప్యంపై ఆరా తీశాడు ప్రస్తుతం ప్రాజెక్టులో లో 7 టీఎంసీల నీళ్లు ఉన్నాయని అందువలన కొద్దిగా పనులు జాప్యం జరుగుతుందని అధికారులు మంత్రికి తెలిపారు. నీళ్లు తగ్గుతున్న కొద్దీ పనుల్లో వేగం పెంచుతామని పేర్కొన్నారు. నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ నిబంధనల మేరకు నిర్మాణ పనులను చేపట్టాలని మంత్రి సూచించారు. సింగూర్ ప్రాజెక్టు సిలారపు రాజనర్సింహ కాలువ (ప్రధాన కాలువ) లైనింగ్ పనులను పరిశీలించారు. ఉన్నత స్థాయి అధికారుల సమావేశం ఏర్పాటు చేయాలి సింగూర్ డ్యాం సేఫ్టీ పనులతో పాటు టూరిజం అభివృద్ధిపై ఉన్నత స్థాయిలో సమీక్ష సమావేశం నిర్వహించాలని మంత్రి అధికారులను ఆదేశించారు. సింగూర్ ప్రాజెక్టులో ఉన్న ఐలాండ్ అభివృద్ధిపై టూరిజం అధికారులతో చర్చించారు. సింగూరు ప్రాజెక్టు డ్యాం బ్యూటిఫికేషన్ పై అధికారులకు పలు సూచనలు, ఆదేశాలు ఇచ్చారు. ఐలాండ్ అభివృద్ధి బోటింగ్, పార్కులు, గార్డెన్ బ్యూటిఫికేషన్, కాటేజిల నిర్మాణం, రెస్టారెంట్, వాటర్ స్పోర్ట్స్ ఏర్పాట్లపై ఇరిగేషన్, టూరిజం అధికారులతో జాయింట్ మీటింగ్ నిర్వహించి చర్చించారు. పెద్దారెడ్డి పేట లిఫ్ట్ ఇరిగేషన్ పనులపై మంత్రి సమీక్షించారు. అందోల్ పెద్ద చెరువు ట్యాంక్ బండ్ బ్యూటిఫికేషన్ తో పాటు పర్యాటకంగా అభివృద్ధి చేయడం పై అధికారులతో చర్చించారు. ఆందోల్ నియోజకవర్గం లో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణ పనులను వేగవంతం చేయాలని మంత్రి ఆదేశించారు.

**ఇసుక క్వారీలు తక్కువగా ఉన్నాయి:**

మాకు కేటాయించిన క్వారీల్లో ఇసుక తక్కువగా ఉందని రాష్ట్ర మంత్రి దామోదర్ దృష్టికి కాంట్రాక్టర్లు తీసుకువచ్చారు. ప్రాజెక్టు రివిట్‌మెంట్ కాల్వ సిమెంట్ లైనింగ్ పనుల గుత్తేదారుల సమస్యలు ఏమైనా ఉన్నాయా మంత్రి ప్రశ్నించగా కాంట్రాక్టర్లు పై విధంగా స్పందించారు. దీంతో మంత్రి జోక్యం చేసుకొని డిఆర్‌ఓ పాండుకు ఇసుక సమస్యలు పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో విద్యార్థులకు మెరుగైన మౌలిక సదుపాయాల, స్పోర్ట్స్ ఫెసిలిటీస్ కల్పన కు అవసరమైన ప్రతిపాదనలు రూపొందించాలని మంత్రి అధికారులను ఆదేశించారు.

# రామగుండంలో తహసీల్దార్ ను వెంటనే నియమించండి..!

**గోదావరిఖని ఏప్రిల్ 13,మన సాక్షి:**



రామగుండం ఎమ్మార్వో కార్యాలయంలో తహసీల్దార్ లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని భారతీయ జనతా పార్టీ (బీజేపీ) నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో రామగుండం తాసిల్దార్ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి రామగుండం నియోజకవర్గ ఇన్చార్జి కందుల సంధ్యారాణి మాట్లాడుతూ గత 15 రోజులుగా రామగుండం ఎమ్మార్వో కార్యాలయంలో తహసీల్దార్ లేకపోవడంతో ప్రజల తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ప్రజలకు అత్యవసర సేవలు అందించే కీలకమైన ఎమ్మార్వో కార్యాలయంలో తహసీల్దార్ లేకపోవడం పరిపాలనా వైఫల్యమని విమర్శించారు. ప్రభుత్వం వెంటనే స్పందించి అధికారిని నియమించి ప్రజల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సుల్వ లక్ష్మీ నరసయ్య - పద్మ, తడగొండ నరసయ్య, అంతర్గాం మండల అధ్యక్షులు బోడకుంటి సుభాష్, ఊరకొండ అపర్ణ, వెల్తూరి రజిత రాజయ్య, గోగుల రమేష్,ఆలకుంట మహేష్,చిలువేరి కుమార్,బూడిద హర్ష,రామగిరి నరేష్, అందే రాజ్ కుమార్ చారి ,బాలసాని సత్తయ్య గౌడ్,అంకరి భరత్, కొట్టే నరేష్, జక్కన బాలు, హనుమాన్ల వెంకటేష్, జక్కుల ప్రవీణ్-పద్మ , శిలారపు కళ్యాణ్ , శ్రీకాంత్, ఎరుకొండ తిరుపతి, ఎల్లపు రాజు, బండారి శాం పటేల్ ,బియ్యాల శ్రీకాంత్, బుంగ మహేష్, శంకరమ్మ, తీగుట్లనవీన్,మాదర బోయిన రాకేష్, సునీల్,ఐలేష్, సాయి, కోడూరి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# రక్తపు చారలు లేని రోడ్లే లక్ష్యం కావాలి

**నారాయణపేట టౌన్, ఏప్రిల్ 13, మన సాక్షి :-**



రోడ్డు ప్రమాదాలు నివారించి రక్తపు చారలు లేని రహదారులు లక్ష్యం కావాలని నారాయణపేట సి ఐ శివశంకర్ అన్నారు. సోమవారం అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా నారాయణపేట టౌన్ ఎస్సై వెంకటేశ్వర్లు, రూరల్ ఎస్సై సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో రోడ్డు భద్రత కమిటీలు ఏర్పాటు చేశారు. రోడ్డు భద్రత నియమాలు పాటిం చాలని గ్రామ సభలలో ప్రతిజ్ఞ చేయించారు.జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఆదేశాల మేరకు అరైవ్ అలైవ్ కార్యక్రమం 4వ దశలో భాగంగా టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో, నారాయణపేట రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోనీ ప్రతి గ్రామంలో రోడ్డు భద్రత నియమాలు పాటించాలని, రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా అవగాహన కార్యక్రమలు నిర్వహించారు. ప్రతి గ్రామంలో గ్రామ పంచాయతీ వద్ద గ్రామ సభ నిర్వహించి అందులో గ్రామ కార్యదర్శి, గ్రామ సర్పంచ్, గ్రామ ప్రజల, రిటైర్డ్ ఉద్యోగులు, అంగన్వాడి టీచర్లు, ఆశ వర్కర్లతో గ్రామ కమిటీలు ఏర్పాటు చేసి రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అవగాహన కల్పించారు.

ఈ కార్యక్రమం చివరలో గ్రామ ప్రజలందరూ రోడ్డు భద్రతా నియమాలు తప్పనిసరిగా పాటిస్తామని ప్రమాణం చేశారు. ఈ కార్యక్రమం ద్వారా గ్రామంలో రోడ్డు ప్రమాదాలను తగ్గించడమే లక్ష్యమని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ, సర్పంచ్ లు గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు మరియు ఇతర ప్రజలు పాల్గొన్నారు.

# శ్రీపాదరావుకు ఘన నివాళులు

**గోదావరిఖని ,ఏప్రిల్ 13,మన సాక్షి:**



ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ శాసనసభ స్పీకర్ దుద్దిల్ల శ్రీపాద రావు 27వ వర్ధంతి కాంగ్రెస్ పార్టీ కార్పొరేషన్ అధ్యక్షులు బొంతల రాజేష్ ఆధ్వర్యంలో నిర్భహించారు. ఈ మేరకు సోమవారం స్థానిక గోదావరిఖని బస్టాండ్ ఎదురుగా గల శ్రీపాద రావు విగ్రహానికి స్థానిక ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ హాజరై పూలవేసి ఘన నివాళుల ర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ శ్రీ పాద రావు ప్రజాసేవలో చేసిన విశేష కృషిని స్మరించుకుంటూ వారి ఆశయాలను కొనసాగించడం అందరి బాధ్యత అని తెలిపారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ మహంకాళి స్వామి, డిప్యూటీ మేయర్ పాతిపెల్లి ఎల్లయ్య, కార్పొరేటర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# విద్యార్థులకు ప్లేట్లు, గ్లాసులు పంపిణి

**గోదావరిఖని,ఏప్రిల్ 13,మన సాక్షి:**



స్వర్గీయ శ్రీ పాదరావు వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ అధ్యక్షులు కొప్పుల శంకర్ ఆధ్వర్యంలో స్థానిక హనుమాన్ నగర్ లో ని ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల కు ప్లేట్లు, గ్లాసులు అందచేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కార్పొరేషన్ అధ్యక్షుడు బొంతల రాజేష్, కొప్పుల శంకర్ మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ ఆవేశలమేరకు కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమం లో పార్టీ సీనియర్ నాయకులు కాల్వ లింగస్వామి, కార్పొరేటర్ దూళికట్ట సతీష్, ఎన్ ఎస్ యు ఐ నాయకుడు దాసరి విజయ్, కాంగ్రెస్ నాయకురాలు కనకలక్ష్మి, లీగల్ సెల్ కన్వీనర్ ఏజిపి ముష్కి రవికుమార్ యాదవ్, కాదాసి శేఖర్, పోయిల సాగర్, వంశీ ప్రతాప్, బైరిమల రాజ్ కుమార్, కమల్, తదితరులు పాల్గొన్నారు.



# ఆర్టీజన్ కార్మికుల సమ్మెకు వివిధ సంఘాల మద్దతు

**నారాయణపేటటౌన్,ఏప్రిల్ 13,మన సాక్షి :**

విద్యుత్ ఆర్టీజన్ కార్మికుల న్యాయమైన డిమాండ్ల సాధన కు ఉద్యోగసంఘాల మద్దత్తు తోపాటు, కార్మిక సంఘాల మద్దతు సైతం లభించింది. సోమవారం 1104 యూనియన్ సర్కిల్ సెక్రటరీ మొగులప్ప, అడిషనల్ సెక్రటరీ రవీంద్ర చారీ, డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ శంకర్ నాయక్ , డివిజన్ అడిషనల్ సెక్రటరీ మహేష్ గౌడ్, 327 యూనియన్ కె.ఎల్. శ్రీనివాస్ , డివిజన్ అడిషనల్ సెక్రటరీ భీమప్ప , టి.యూ.సి.ఐ. జిల్లా కార్యదర్శి బోయిన్ పల్లి రాము, ఉపాధ్యక్షుడు నర్సింహ లు మద్దత్తు తెలిపిన వారిలో ఉన్నారు. ఆర్టీజన్ కార్మికుల సమ్మె కు ప్రతి యూనియన్ నుండి శాశ్వత ఉద్యోగులు సైతం టేంట్ లో కూర్చొని సహకారం అందించేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకుడు రాఘవెందర్ గౌడ్, ఉమ్మడి జిల్లా కన్వీనర్ దిల్ దార్, డివిజన్ ఛైర్మెన్ నర్సింహులు, కొ ఛైర్మన్ లక్ష్మికాంత్, రమేష్. కన్వీనర్ జైపాల్, శ్రీధర్, జె. వెంకటెష్, గుండప్పా, మహమ్మద్ పాష, ఇతరనాయకులు పాల్గొన్నారు.

## చిన్నపిల్లలు బైకులు నడిపితే కేసులు నమోదు




**శివంపేట,ఏప్రిల్ 13,మన సాక్షి:**

శివంపేట మండలంలోని చిన్న గొట్టిముట్ల గ్రామపంచాయతీలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా 99వ రోజులో కార్యక్రమంలో భాగంగా గ్రామ సభ నిర్వహించారు.గ్రామసభ గ్రామ సర్పంచ్ ఎస్ నారాయణరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రోడ్డు భద్రత ప్రజలకు యువకులకు గ్రామస్తులకు చక్కటి అవగాహన కల్పించారు లైసెన్ లేనిది వివాహనలు నడపరాదు మద్యం తాగి నడిపితే కఠిన చర్యలు తీసుకొని పోలీసులు కేసు నమోదు చేస్తారని సర్పంచ్ ఎస్ నారాయణరావు చెప్పారు. లైసెన్ కలిగిన వారు మాత్రమే 18 ఏళ్లు నిండిన వారు మాత్రమే వాహనాలు నడపలని లేకుంటే పోలీస్ శాఖ కేసు నమో చేసి చర్యలు తీసుకుంటారని ప్రజలకు చక్కటి అవగాహన కల్పించాలి ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పాపయ చారి. పోలీస్ సిబ్బంది మహేందర్. అదేవిధంగా గ్రామపంచాయతీ కార్మికులకు సర్పంచ్ సర్ఫోలు సబ్బులు పరిశుద్ధ కార్మికులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సభ్యులు ప్రజలు తదితరులు ఉన్నారు

## అంబేద్కర్ విగ్రహ ప్రతిష్టాపనకు మాజీ ఎంపీపీ విరాళం

**వెల్దండ,ఏప్రిల్ 13, మన సాక్షి :**



నాగర్ కర్నూలు జిల్లా వెల్దండ మండలం బొల్లంపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని చల్లపల్లి గ్రామంలో నిర్మిస్తున్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి వెల్దండ మాజీ ఎంపీపీ పకాడి.జయప్రకాశ్ భారీ విరాళం ప్రకటించడం జరిగింది. సోమవారం ఆయన స్వగృహంలో అంబేద్కర్ యువజన సంఘం కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో జయప్రకాష్ రూ. 25 వేల రూపాయల విరాళం ప్రకటించారు. మహనీయుని విగ్రహ ఏర్పాట్లు తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని, మహనీయుల ఆశయ సాధన కొరకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆయన పేర్కొన్నారు. అనంతరం కమిటీ సభ్యులు ఆయనకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు కొమ్ము రామస్వామి, పకాడి రామస్వామి, అయోధ్య, అంబేద్కర్ యువజన సంఘం కమిటీ సభ్యులు పడాల వెంకటేష్, కొమ్ము ఈశ్వర్, పరమేష్, పోలే అంజయ్య, పకాడి జంగయ్య, జగదీశ్వర్,అంజయ్య, బస్వరాజు,విజయ్ కుమార్, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి వివేక్ వెంకటస్వామిని కలిసిన జిల్లా గ్రంధాలయం చైర్మన్..!

**శివంపేట,ఏప్రిల్ 13,మన సాక్షి:**



మెదక్ జిల్లా గ్రంథాలయం చైర్మన్ చిలుముల సుహాసిన్ రెడ్డి. శివంపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొడకంచి సుదర్శన్ గౌడ్. మర్యాదపూర్వకంగా హైదరాబాద్లోని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకట స్వామిని మర్యాదపూర్వకంగా కలిశారు మెదక్ జిల్లాకు సంబంధించిన సమస్యలను రాష్ట్ర మంత్రి వివేక్ వెంకటస్వామి దృష్టికి తీసుకెళ్లారు మెదక్ జిల్లా అభివృద్ధికి తన వంతు సహకారం కచ్చితంగా ఉంటుందని మంత్రి వారికి హామీ ఇచ్చారు వారి వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు కందికొండ అశోక్. సింగిరెడ్డి రాజిరెడ్డి. నాయకులు కార్యకర్తలు ఉన్నారు

## బీఆర్ఎస్ కో ఆప్షన్ సభ్యుల నామినేషన్ దాఖలు

**ఆమనగల్లు,ఏప్రిల్ 13,మన సాక్షి:**



ఆమనగల్లు మున్సిపాలిటీ కార్యాలయంలో బుధవారం నాడు బీఆర్ఎస్ పార్టీ తరపున కో ఆప్షన్ సభ్యులుగా నామినేషన్ దాఖలు చేయటం జరిగింది.నామినేషన్ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా కౌన్సిలర్ పాపిశెట్టి రాము హాజరై కమీషనర్ శంకర్ నాయక్ కు సభ్యులుగా సయ్యద్ ఖలీల్, జంతుక అల్లాజీ, కమటం రాధమ్మ, అస్మత్ బేగం,అభ్యర్థుల తరపున నామినేషన్ పత్రాలను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల వెలువడిన మున్సిపాలిటీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ మెజార్టీ స్థానాలు దక్కించుకున్న నాటకీయ పరిణామాలు చోటు చేసుకోవటంతో చైర్మన్ పీఠాన్ని కోల్పోయారు.దీంతో మెజార్టీ కౌన్సిలర్ సభ్యులు ఉండటంతో అధిక కో ఆప్షన్ స్థానాలు కైవసం చేసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ లు ఎనుమల్ల రమేష్, అంజయ్య యాదవ్,నాగిళ్ళ జగన్, ఎంగలి భాగ్యమ్మ,కాలె యశోదమ్మ, పుల్లారెడ్డి అనూష,నాయకులు వర్కింగ్ ప్రెసిడెంట్ నిరంజన్ గౌడ్,ఎంగలి రఘు,వెంకటయ్య, సైదులు గౌడ్,పరమేష్, విక్రమ్, శ్రీశైలం,జహంగీర్,శ్రీధర్,అఫ్రోజ్,లు పాల్గొన్నారు.

## నత్తనడకన మిషన్ భగీరథ

**ఆమనగల్లు, ఏప్రిల్ 13,మన సాక్షి:**




చుక్క నీరు లేక ప్రజల అవస్థలు ఆమనగల్లు మున్సిపాలిటీలో పనులన్నీ నత్తనడకన సాగడం కాలనీల్లో నీటి చుక్క లేక ఆ ప్రాంత వాసులు అవస్థలు పడుతున్నారు. గత వారం రోజులుగా మంచినీటి సరఫరా నిలిచిపోవడంతో కాలనీ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.గుంతల వల్ల బాటసారులు ప్రమాదాలకు గురవుతున్నారు. ఆమనగల్లు మున్సిపాలిటీ ఆదర్శనగర్ కాలనీలో మిషన్ భగీరథ పైప్లైన్ పనుల కోసం తప్పిన గుంతలు మిషన్ భగీరథ కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో డ్రైనేజ్ మంచినీటి పైపులు ధ్వంసమై మొరుగుని రోళ్లపై చేరుతుంది.ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే మంచినీటి సరఫరా సిసి రోడ్లు వేసి కాలనీ వాసులు కష్టాలను తీర్చాలని సన్నగా వస్తుండటంతో ఏ కాలంలోనైనా సరే అక్కడి వాసులు తాగునీటి కోసం నానా అవస్థలు పడుతున్నారు.

# అంబేద్కర్ ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలి

**నారాయణపేట టౌన్,ఏప్రిల్ 13, మన సాక్షి :-**



తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ వారి ఆదేశాలకు అనుగుణంగా బి.ఆర్.అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని సోమవారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో వుమన్ డెవలప్మెంట్ సెంటర్ లో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. బి.ఆర్.అంబేద్కర్ అమూల్యమైన సూక్తులతో మహనీయుడిని స్మరించుకుందాం అంటూ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి సదస్సును ప్రారంభించారు .యావత్ భారతావనికి అందించిన విలువైన సేవలను స్మరించుకుంటు అంబేద్కర్ చెప్పిన విలువైన సూక్తులనూ తెలిపారు. భారతదేశ చరిత్రలో అత్యంత ప్రభావవంతమైన వ్యక్తులలో వారిలో ఒక ప్రసిద్ధ పేరు భీమ్‌రావ్ రామ్‌జీ అంబేద్కర్ ఒకరని, ఈ గొప్ప భారతీయ దేశభక్తుని పేరు చరిత్ర పుటలలో ప్రతి భారతీయుని హృదయంలో ఎల్లప్పుడూ సజీవంగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ సదస్సులో హాజరైన ప్రజలకు బాల్యవివాహాలు, బాలకార్మిక చట్టాలు, వరకట్న వేదింపులు, పోక్సో చట్టాలు, ఫండమెంటల్ రైట్స్, ప్రాథమిక హక్కులు, లోక్ అదాలత్ లో ఉచిత న్యాయం, ఉచిత అడ్వకేట్ పొందడం, పబ్లిక్ రిలేవెంట్ ఇంటిమేషన్ రైట్స్ మరియు సమానత్యము హక్కు, చట్టాల గురించి వివరించారు . ఈ కార్యక్రమంలో పారా లీగల్ వాలంటీర్స్ హాజమ్మ, వుమన్ డెవలప్మెంట్ సెంటర్ టీచర్ మహాదేవి, కౌన్సిలర్ సత్య రఘుపాల్ రెడ్డి, వుమన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ నరసింహ , వార్డు సభ్యులు పాల్గొన్నారు.

# సాకారం అవుతున్న పేదల సొంతింటి కల

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో వేగం

**ఆర్మూర్, ఏప్రిల్ 13, మన సాక్షి:**




నిరుపేదల సొంతింటి కల సాకారమవుతోంది.ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా మండలంలోని వందలాది నిరుపేద కుటుంబాలలో ఆనందం వెల్లివిరుస్తోంది. ఇప్పటికే ఆలూర్ మండలంలోని పలు గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు పూర్తి స్థాయికి చేరుకున్నాయి. ప్రభుత్వం ద్వారా 5 లక్షల రూపాయలు మంజూరు కాగా మిగతా రూపాయలు కలుపుకొని వారి ఇంటి యొక్క నిర్మాణాన్ని అందంగా నిర్మించుకుంటున్నారు.ఆలూరు మండల వ్యాప్తంగా మొత్తం 458 ఇండ్లు మంజూరు కాగా, అధికార యంత్రాంగం మరియు లబ్ధిదారుల కృషితో పనులు శరవేగంగా సాగుతున్నాయి. వీటిలో ఇప్పటికే 60 ఇండ్లు అన్ని హంగులతో పూర్తిస్థాయిలో నిర్మాణాన్ని పూర్తి చేసుకొని గృహప్రవేశాలకు సిద్ధంగా ఉన్నాయి.మిగిలిన నిర్మాణాల పురోగతిని పరిశీలిస్తే, 264 ఇండ్లు బేస్‌మెంట్ పూర్తి చేసుకొని గోడల దశకు చేరుకున్నాయి. మరో 185 ఇండ్లు స్లాబ్ లెవల్ వరకు పూర్తి కావడంతో తుది మెరుగులు దిద్దుకుంటున్నాయి. అలాగే, మరో 56 ఇండ్లకు ముగ్గు పోసి పునాది పనులకు శ్రీకారం చుట్టారు.మండల ఎంపీడీవో గంగాధర్ తెలిపారు. ఒకప్పుడు సరైన నివాసం లేక ఇబ్బందులు పడ్డ నిరుపేదలు, ఇప్పుడు తమ కళ్ల ముందే ఇందిరమ్మ ఇండ్లు రూపుదిద్దుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నారు. అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ పనులను పర్యవేక్షిస్తుండటంతో, మిగిలిన ఇండ్లు కూడా త్వరలోనే పూర్తవుతాయని లబ్ధిదారులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఈ పథకం ఆలూరు మండలంలోని పేద కుటుంబాలకు శాశ్వత గూడును కల్పిస్తూ, వారి జీవితాల్లో వెలుగులు నింపుతోంది.

## ఎస్సీ కార్పొరేషన్ లో 9 మంది లబ్ధిదారులు ఎంపిక



**శివంపేట,ఏప్రిల్ 13 ,మన సాక్షి:**

శివంపేట మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన ఎస్సీ కార్పొరేషన్ పథకంలో దరఖాస్తు చేసుకున్న సో ఏమో ఉపాధి కొరకు మండల కేంద్రమైన శివంపేట ఎంపీడీవో కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహించారు. శివంపేట ఎంపీడీవో వెంకట లక్ష్మమ్మ. శివంపేట ఇండియన్ బ్యాంక్ మేనేజర్ లక్ష్మి.యూనియన్ బ్యాంక్ ఆఫ్ దొంతి. తెలంగాణ గ్రామీణ బ్యాంక్ కోమారం. ఎస్బిఐ నర్సాపూర్. బ్యాంకులకు చెందిన బ్యాంక్ మేనేజర్ల ఆధ్వర్యంలో లబ్ధిదారులకు ఇంటర్వ్యూలు నిర్వహించామని ఎంపీడీవో వెంకట లక్ష్మమ్మ తెలిపారు. అర్హులైన వారు 9 మంది లబ్ధిదారులను ఎంపిక నిర్వహించామని చెప్పారు. టు వీలర్ త్రీ వీలర్ ద్వారా యువతకు స్వయం ఉపాధి కోసం ప్రభుత్వం ద్వారా వారిని ఎంపిక చేసినట్లు చెప్పారు.ఈ ఇంటర్వ్యూలో ఐకెపి ఏపీ ఎం. పెంటా గౌడ్. బ్యాంక్ మేనేజర్లు ఆయా గ్రామాలకు చెందిన లబ్ధిదారులు పాల్గొన్నారు

## 17న జిల్లా వ్యాప్తంగా నిరసన విజయవంతం చేద్దాం..!



**నారాయణపేట టౌన్,ఏప్రిల్ 13, మన సాక్షి :**

ఉద్యోగ,ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారం కోసం ఈ నెల 17న నిర్వహించే నల్ల బ్యాడ్జీలతో నిర్వహించే నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని టి జి జె ఎ సి నారాయణ పేట జిల్లా నాయకులు పిలుపునిచ్చారు.సోమవారం టి జి జేఏసీ నారాయణపేట జిల్లా విస్తృతస్థాయి సమావేశం జిల్లా కేంద్రంలోని స్కిల్ డెవలప్మెంట్ కేంద్రంలో జేఏసీ చైర్మన్ నరసింహ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశంలో భాగ స్వామి సంఘాల బాధ్యులు మాట్లాడుతూ 17న రాష్ట్ర శాఖ పిలుపుమేరకు అన్ని మండల కేంద్రాలలో జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో ఉద్యోగ ఉపాధ్యాయులు భోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జీలు ధరించి పిఆర్సి, డిఏలు, పెండింగ్ బిల్లులు, హెల్త్ కార్డులు,రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలు, ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసము ఉద్యమ బాట పట్టవలసి వచ్చిందని వారన్నారు. ప్రభుత్వము మేనిఫెస్టోలో ఇచ్చిన విధంగా కాంట్రిబ్యూటర్ పెన్షన్ స్కీమును రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని జేఏసీ డిమాండ్ చేసింది.ఈ సమావేశంలో జేఏసీ సెక్రెటరీ జనరల్ మొ గులప్ప, అడిషనల్ సెక్రటరీ జనరల్ వై జనార్దన్ రెడ్డి, జేఏసీ కోచెర్మన్లు రెడ్డెప్ప, బాలాజీ, రామ్ రెడ్డి,లక్ష్మీకాంత్, రామ్ గోపాల్,సూర్యచంద్ర,అశోక్ గౌడ్ భాగస్వామ్య సంఘాల బాధ్యులు గజలప్ప, నారాయణ, అశోక్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం

**ఊర్కొండ, ఏప్రిల్ 14,మన సాక్షి:**



ఉర్కొండ మండలం ముచ్చర్లపల్లి గ్రామంలో ఎస్సై కృష్ణదేవ గారి ఆధ్వర్యంలో ప్రజాపాలన ప్రగతి -- 99 భాగంగా గ్రామ సభ నిర్వహించబడింది. ఈ కార్యక్రమం లో ఏఎస్సై ఎంపీడీఓ సత్యపాల్ రెడ్డి సర్పంచ్ వినిత ధర్మేందర్ రెడ్డి , ఉపసర్పంచ్ సాయి కిరణ్ రెడ్డి , పంచాయతీ కార్యదర్శి బాలస్వామి,వార్డు సభ్యులు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమం ఎంతో ఉత్సాహంగా జరిగింది మరియు ముఖ్యమైన అంశాలపై చర్చలు జరిగాయి.ఈ సందర్భంగా ఎస్సై కృష్ణదేవ , ఏఎస్సై ఎంపీడీఓ సత్యపాల్ రెడ్డి,సర్పంచ్ వినిత ధర్మేందర్ రెడ్డి మాట్లాడుతూ రోడ్డు భద్రతపై విస్తృతంగా అవగాహన కల్పించారు. ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటించాలని, హెల్మెట్ ధరించడం, మద్యం సేవించి వాహనాలు నడపకూడదని సూచించారు.అలాగే గ్రామంలో భద్రతను పెంచేందుకు సీసీ కెమెరాల ఏర్పాటు అవసరమని వివరించారు.చివరగా గ్రామ ప్రజలందరూ కలిసి రోడ్డు భద్రతపై ప్రమాణం చేశారు. గ్రామ అభివృద్ధి, ప్రజల భద్రత సామాజిక బాధ్యతపై అందరూ కలిసి పనిచేయాలని సంకల్పించారు. ప్రజల ఐక్యత, సహకారం ఈ కార్యక్రమాన్ని మరింత విజయవంతం చేసింది.

## రోడ్డు భద్రతా నియమాలు పాటించడంతో ప్రమాదాలు దూరం

**వెల్దండ, ఏప్రిల్ 13,మన సాక్షి:**



ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలు పాటించి ఏకాగ్రతతో డ్రైవింగ్ చేసి సురక్షిత గమ్యస్థానాలను చేరుకోవడం ద్వారానే ప్రమాదాలు వివరించవచ్చని సీఐ రఘువీర్ రెడ్డి సూచించారు. సోమవారం వెల్దండ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ మట్ట యాదమ్మ అధ్యక్షతన రోడ్డు భద్రతపై అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ.. రోడ్డు నిబంధనలను అందరూ తప్పనిసరిగా పాటించాలన్నారు. హెల్మెట్ ధరించకపోవడం, మద్యం తాగి వాహనాలు నడపడం చట్టరీత్య నేరమన్నారు. మైనర్లకు వాహనాలు ఇవ్వద్దని, నిబంధనలు అతిక్రమించి మైనర్లకు వాహనాలు ఇస్తే.. ఇచ్చిన వారిపై కేసులు నమోదు చేస్తామన్నారు. నిత్యం చోటు చేసుకుంటున్న రోడ్డు ప్రమాదాలపై నివారణ చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అనంతరం రోడ్డు భద్రతపై ప్రజలతో ప్రతిజ్ఞ చేయించారు. రోడ్డు భద్రత అవగాహనపై నూతన కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సై కురుమూర్తి, ఉపసర్పంచ్ శ్రీను ముదిరాజ్, కార్యదర్శి గిరి గౌడ్, నాయకులు కష్టాల్, సిరిసనగండ్ల శేఖర్, బాదేపల్లి రమేష్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మట్ట భరత్ గౌడ్, మరియు వార్డు సభ్యులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గ్రామసభలలో ఏర్పాట్లు సక్రమంగా ఉండాలి

**ఊర్కొండ, ఏప్రిల్ 13,మన సాక్షి:**




నాగర్ కర్నూల్ జిల్లా ఊర్కొండ మండలం గ్రామసభ నిర్వహణకి సంబంధించి మీ గ్రామంలో క్రింది ఏర్పాట్లు తప్పనిసరిగా చేయవలసిందిగా సూచించనైనది.

గ్రామ సభ నిర్వహణకు అనుకూలమైన స్థలం (గ్రామ పంచాయతీ కార్యాలయం/స్కూల్ ప్రాంగణం) ఏర్పాటు చేయాలి. మైక్ మరియు సౌండ్ సిస్టమ్ ఏర్పాటు చేయాలి.గ్రామ ప్రజలకు ముందుగా సమాచారం ఇవ్వాలి(డప్పు, మైక్ ప్రకటనలు, వాలంటీర్లు ద్వారా). యువత, వాహనదారులు, మహిళలు, గ్రామ పెద్దలు అధిక సంఖ్యలో హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలి. కమిటీ సభ్యులు 8--9 మంది ఉండాలి, అందులో కనీసం 3 మహిళలు ఉండాలి. కమిటీ సభ్యుల పూర్తి వివరాలు పేరు, మొబైల్ నంబర్ నమోదు చేయాలి. గ్రామ సభలో రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించాలి.హెల్మెట్ వినియోగం, మద్యం సేవించి వాహనం నడపకూడదని, అధిక వేగం నివారించాలనే అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించాలి. రోడ్డు భద్రత ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించాలి. గ్రామంలో ఉన్న రోడ్డు సమస్యలు గోతులు, లైటింగ్ లేకపోవడం, స్పీడ్ బ్రేకర్లు లేకపోవడం మొదలైనవి) గుర్తించి నివేదిక ఇవ్వాలి. ప్రతి కమిటీకి ఒక వాట్సాప్ గ్రూప్ ఏర్పాటు చేసి సంబంధిత అధికారులను చేర్చాలి. ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించుటకు మీ వంతు సహకారం అందించవలసిందిగా కోరారు.

## రోడ్డు భద్రత పై వాహనదారులకు అవగాహన

**శివంపేట,ఏప్రిల్ 13,మన సాక్షి:**



రోడ్డు భద్రతలో భాగంగా మండల కేంద్రమైన శివంపేట గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రామ సర్పంచ్ వెంకటేశం అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎంపీడీవో వెంకట లక్ష్మమ్మ. ఎస్సై మధుకర్ రెడ్డి. మండల ప్రత్యేక అధికారి. ప్రతాప్ సింగ్. పంచాయతీ కార్యదర్శి రమాదేవి ఆధ్వర్యంలో వాహనదారులకు ప్రజలకు గ్రామస్తులకు అవగాహన కల్పించారు ప్రతివారు వాహనం నడిపేవారు హెల్మెట్ బెల్టు లైసెన్ కలిసి కలిగి ఉండాలని ఎస్ఐ మధుకర్ రెడ్డి వారి సూచించారు యువకులకు గ్రామస్తులకు తదితరులు అవగాహన కల్పించి చైతన్యపరిచారు ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సభ్యులు గ్రామస్తులు ప్రజల తదితరులు పాల్గొన్నారు

## ప్రజావాణి ఫిర్యాదులను సత్వరం పరిష్కరించాలి

**నారాయణపేట టౌన్, ఏప్రిల్ 13, మన సాక్షి :**



ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫణీంద్ర రెడ్డి అధికారులకు సూచించారు. కలెక్టర్ సోమవారం ప్రజావాణి సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను విన్నవిస్తూ అర్జీలను అదనపు కలెక్టర్ కు సమర్పించగా, ప్రజల ఫిర్యాదులను సమస్యలను సావధానంగా విన్న అదనపు కలెక్టర్ సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులను ఆదేశించారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ సత్వరమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కాగా సోమవారం నాటి ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 48ఫిర్యాదులు వచ్చాయి. ఈ కార్యక్రమంలో ఆర్.డి.ఓ.రామచందర్, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ జీవిత చరిత్ర పుస్తకాల పంపిణీ

**వెల్దండ ఏప్రిల్ 13,మన సాక్షి:**



నాగర్ కర్నూల్ జిల్లా వెల్దండ మండలం అజిలాపూర్ ప్రాథమికోన్నత పాఠశాలలో అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని సోమవారం అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో విద్యార్థులకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జీవిత చరిత్ర పుస్తకాలు పంపిణీ చేశారు. డా. అంబేద్కర్ ఎవరు, ఆయన ఏం చేశారు, అనే పుస్తకాలను విద్యార్థులకు అందజేశారు. అదేవిధంగా అంబేద్కర్ జీవితం కార్యచరణకు సంబంధించిన విషయాలను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు డేవిడ్ రాజ్, నాయకులు సందీప్ , నాగరాజు , అనీష్ వర్మ, శివకుమార్, శ్రావణ్, సాయి, ఉపాధ్యాయులు భాస్కర్ రావు, శ్రీనివాసులు, జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## రైతు సంక్షేమమే ప్రజా ప్రభుత్వ ధ్యేయం

- కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

**వెల్దండ,ఏప్రిల్ 13,మన సాక్షి:**



రైతుల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ ధేయమని, దేశానికి అన్నం పెట్టే అన్నదాతలకు ప్రభుత్వం అండగా ఉంటుందని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. సోమవారం వెల్దండ ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం కార్యాలయంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని రాష్ట్ర పొల్యూషన్ కమిటీ సభ్యుడు బాలాజీ సింగ్ తో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రైతులు పండించిన ప్రతి పంటలను ప్రభుత్వం కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం కేటాయిస్తున్న క్వింటాల్ ధర రూ. 2400 రూపాయలు , రైతులందరూ సద్వినియోగపరుచుకోవాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో అమ్మడం ద్వారా మధ్యలో దళారుల ప్రమేయం లేకుండా మద్దతు ధరను ప్రభుత్వం చెల్లిస్తుందని సూచించారు. రైతులను రాజులను చేయాలని సంకల్పంతోనే ప్రజా ప్రభుత్వం అనేక సంక్షేమ అభివృద్ధి పథకాలను చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ భీష్మ కార్తీక్ కుమార్, ఎంపీడీవో కృష్ణయ్య, శ్రీనివాసులు, శోభారాణి, మార్కెట్ చైర్మన్ మనీలా సంజీవ్ కుమార్ యాదవ్, సర్పంచ్లు మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్, రవీందర్ నాయక్, గన్య నాయక్, డిసిసి జిల్లా ఉపాధ్యక్షులు భూపతి రెడ్డి, డిసిసి కార్యదర్శి మోతిలాల్ నాయక్, మండల పార్టీ అధ్యక్షుడు హరి కిషన్ నాయక్, ఉప సర్పంచ్ శ్రీను ముదిరాజ్, నాయకులు కేసముల్ల కృష్ణ, కిష్టాల్, ముదిగొండ రమేష్,పురుషోత్తం చారి ,లచ్చిరాం నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## మా భూమి ముద్దు..రిజర్వాయర్ వద్దు..!

- డిండి లిఫ్ట్ ఇరిగేషన్ రిజర్వాయర్ ను నిలిపివేయాలి



**వెల్దండ,ఏప్రిల్ 13,మన సాక్షి :**

వెల్దండ మండల పరిధిలోని అజిలాపూర్, ఇర్విన్ గ్రామాలలో నిర్వహించు ఢిల్లీ లిఫ్ట్ ఇరిగేషన్ రిజర్వాయర్ ప్రతిపాదనను విరమించుకోవాలని భూ నిర్వాసితులు సోమవారం నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోష్ కుమార్ కు వినతి పత్రం అందజేశారు. ఈనెల 4న భూ నిర్వాసితులకు అందిన నోటీసుల ప్రకారం గ్రామసభ సమావేశం నిర్వహించి, కల్వకుర్తి ఆర్డీఓ కార్యాలయంలో రాతపూర్వకంగా వినతి పత్రం సమర్పించిన విషయం తెలిసిందే. గ్రామంలో ఒకటి, రెండు ఎకరాల భూమి ఉన్న చిన్న కారు రైతులే చాలావరకు ఉన్నామని, భూములు కోల్పోతే మా ఉపాధి కోల్పోయి రోడ్డున పడతామని వినతి పత్రంలో పేర్కొన్నారు. రిజర్వాయర్ పేరుతో మొత్తం 186.30 ఎకరాల భూమిని కోల్పోతామని,ముఖ్యంగా కులవృత్తిని నమ్ముకొని జీవిస్తున్న గౌడన్నలకు మా భూములలో ఉన్న ఈతచెట్లు, తాటి చెట్లు కోల్పోయి ఉపాధిపరంగా తీవ్రంగా నష్టపోయి రోడ్డున పడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సిద్ధగోని రమేష్ గౌడ్, భూ నిర్వాసితులు మల్లేష్, మహేష్, ఈశ్వర్, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# అసైన్ భూములకు శాశ్వత పట్టాలు కల్పించాలి

**వేములపల్లి,ఏప్రిల్ 13,మన సాక్షి:**



అసైన్డ్ భూములకు శాశ్వత పట్టాలు కల్పించాలని టిఆర్ఎస్ జిల్లా నాయకులు కట్టా మల్లేష్ గౌడ్ అన్నారు. సోమవారం వేములపల్లి మండల తహసిల్దార్ కార్యాలయంలో నిరసన వ్యక్తం చేశారు. అనంతరం తహసిల్దార్ హేమలతకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అసైన్డ్ భూములకు పిఓటి 1977 చట్టం సవరణ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అర్హులైన రైతులందరికీ అసైన్డ్ భూములు కలిగి ఉన్న శాశ్వత పాస్ బుక్కులు ఇవ్వాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో వచ్చిన వెంటనే అసైన్డ్ భూముల్లో సమస్యల పరిష్కరిస్తామని చెప్పి 28 నెలలు గడుస్తున్న ఇప్పటివరకు ఉసేత్తడం లేదని విమర్శించారు. వరంగల్ రైతు డిక్లరేషన్ లో రైతులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. శెట్టిపాలెం గ్రామపంచాయతీ పరిధిలో ముండ్లపాడు, ఇటిక్యాల గ్రామ శివారులో దాదాపు 690 ఎకరాల అసైన్డ్ భూములు ఉన్నాయని అన్నారు. కేరళ మధ్యప్రదేశ్ కర్ణాటక రాష్ట్రాలలో అసైన్డ్ భూములు ఉన్న రైతులకు వెంటనే శాశ్వత పట్టాలు కల్పించాయని ఆయన గుర్తు చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే అసైన్డ్ భూములకు శాశ్వత పట్టాలు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో శెట్టిపాలెం సర్పంచ్ పెద్దపంగా సైదులు,

మజ్జికపు సుధాకర్ రెడ్డి రాజగోపాల్ రావు, గౌరు శ్రీనివాస్, కోడిరెక్క పకి రయ్య, బంటు శ్రీనివాస్ నక్క శేఖర్,చంద్రకళ రాములు, సైదిరెడ్డి, బిక్షం సైదులు, వీరయ్య, ప్రసాద్ రైతులుపాల్గొన్నారు

## అంబేద్కర్ జయంతిని విజయవంతం చేద్దాం..!



**ఆమనగల్లు,ఏప్రిల్ 13,మన సాక్షి:**

ఆమనగల్లు పట్టణ కేంద్రంలో ఏప్రిల్ 14న (మంగళవారం) నేడు నిర్వహించే డాక్టర్ బిఆర్. అంబేద్కర్ 135వ జయంతి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు ఒగ్గు మహేష్ పిలుపునిచ్చారు.కాబట్టి కుల మత ప్రాంతీయ విభేదాలు లేకుండా అందరూ కలిసి అంబేద్కర్ జయంతి నిర్వహించడం మనందరి బాధ్యత అని అన్నారు.ఈ సమావేశంలో వడ్డే శ్రీను,వడ్డే లక్ష్మయ్య,కడారి మహేష్,ఒగ్గు శ్రీను,దేవేందర్,లండం చిన్న జంగయ్య,వస్పుల సాయిలు, రెవల్లి రాజు,కడారి మహేష్, నరేందర్,రవి రాథోడ్,మీసాల రమేష్,జంతుక శంకర్,హాఫీజ్, నాజర్,అబ్దుల్ ఖలీం, శ్రీరాములు, శేఖర్,లు ఉన్నారు.

## ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నిబంధనలు పాటించాలి



**వేములపల్లి,ఏప్రిల్ 13,మన సాక్షి:**

ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నిబంధనలు(రోడ్డు సేఫ్టీ రూల్స్) పాటించాలని, రోడ్డు భద్రతపై వాహనదారులు, ప్రజలు, విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని వేములపల్లి ఎస్సై డి .వెంకటేశ్వర్లు సూచించారు. సోమవారం మండలం కేంద్రంలో గ్రామపంచాయతీ పరిధిలోని స్థానికులకు రోడ్డు భద్రతపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హెల్మెట్ లేకుండా ప్రయాణించడం, మద్యం సేవించి వాహనాలు నడపడం, సీటు బెల్ట్ ఉపయోగించకపోవడం, సెల్ ఫోన్ వినియోగిస్తూ డ్రైవింగ్ చేయడం, అతి వేగంగా, నిర్లక్ష్యంగా వాహనాలు నడపడం వంటి చర్యలు ప్రమాదాలకు దారితీస్తుందన్నారు. ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నిబంధనలు పాటించాలని సూచించారు. దీంతో పాటు రోడ్డు ప్రమాదాలు, ట్రాఫిక్ నిబంధనలు, ఇన్సూరెన్స్పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో హేమలత, ఎంపీడీవో జితేందర్, స్థానిక సర్పంచి పుట్టల సందీప్, ఉపసర్పంచి మల్లయ్య, రావు ఎల్లారెడ్డి, మాలి కాంత రెడ్డి, వార్డ్ మెంబర్లు , స్థానిక ప్రజలు, విద్యార్థులు, పోలీస్ సిబ్బంది, స్థానికులు పాల్గొన్నారు.

## శ్రీశ్రీశ్రీ కంఠమహేశ్వరుని గుడికి విరాళం



**గరిడేపల్లి,ఏప్రిల్ 13,మన సాక్షి:**

గడేపల్లి మండలం తాళ్ల మల్కాపురం శ్రీ శ్రీ శ్రీ కంఠమహేశ్వర స్వామి దేవస్థాన నిర్మాణం కొరకు యామగాని మట్టయ్య గౌడ్ ధ:నాగమ్మ వారి కుమారులు సతీష్ ధ:కళ్యాణి, అనిల్ 70,116రూ,లు ఇవ్వటం జరిగింది ఈ సందర్భంగా ఆలయ కమిటీ పెద్దలు పాల్గొని వారి వారి కుటుంబాన్ని ఆ కంఠమహేశ్వరుడు ఎల్లవేళలా దీవిస్తాడని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ యమ గాని సైదులు గౌడ్ పెద్దలు కొట్టుకుట్టి బిక్షం, కొట్టుకుట్టి వెంకటేశ్వర్లు, ఎలక మట్టయ్య, కోటికూటి బాబు మేకపోతుల రామకృష్ణ మండవ మహేష్, అనంత్ కాశయ్య, అంజయ్య, చంద్రయ్య, ఆనంద్ బాబు, గుడగుంట్ల శీను అనంతూ శేఖర్ వట్టికూటి నాగేంద్రబాబు తదితరులు పాల్గొన్నారు

## ఇండ్ల గణన ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలి

**నారాయణపేట టౌన్,ఏప్రిల్ 13, మన సాక్షి :**



జన గణనలో భాగంగా చేపట్టనున్న ఇండ్ల గణన ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని జన గణన తెలంగాణ రాష్ట్ర సంచాలకులు భారతి హోళ్ళికేరి అన్నారు. సోమవారం హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లతో ఇండ్ల గణన కార్యక్రమ నిర్వహణ ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర సంచాలకులు మాట్లాడుతూ జనగణన కార్యక్రమంలో భాగంగా మే 11వ తేదీ నుండి నిర్వహించే ఇండ్ల గణన ప్రక్రియను ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా పారదర్శకంగా నిర్వహించాలన్నారు.వి.సి.హాల్ నుండి అదనపు కలెక్టర్ లోకల్ బాడీ ఫణీంద్ర రెడ్డి, సిపిఓ కాగా వాహన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జన గణన కార్యక్రమంలో భాగంగా చేపట్టనున్న ఇండ్ల గణన కార్యక్రమాన్ని నిబంధనల ప్రకారం అధికారుల సమన్వయంతో పకడ్బందీగా చేపడతామని తెలిపారు. జిల్లాలో గుర్తించబడిన ఇండ్ల జాబితా బ్లాక్ లలో ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్ల సమన్వయంతో ఇండ్ల గణన ప్రక్రియ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ మేట్స్ లకు ట్రైనింగ్

**గరిడేపల్లి,ఏప్రిల్ 13,మన సాక్షి:**



గరిడేపల్లి మండలంఎంపీడీవో కార్యాలయంలో ఉపాధి హామీ పథకం లో భాగంగా 2026-27 సంవత్సరం నకు సంబందించిన మేట్స్ లకు మరియు ఫీల్డ్ అసిస్టెంట్ లకు ట్రైనింగ్ ఇవ్వడం జరిగింది.పేస్ కూలీలకు అటెండెన్స్ యాప్ కొత్తగా వచ్చినందున ప్రతి ఒక్కరిని ప్రతి రోజు ప్రతి ఒక్కరిని ఫోటో తీయవలసి ఉన్నందున వర్కింగ్ మేట్స్ ను గ్రామ పంచాయతీ నుండి సెలెక్ట్ చేసి వారికి ట్రైనింగ్ ఇవ్వడం జరిగింది. సోమవారం మండల పరిషత్ కార్యాలయం లో ఎంపీడీఓ సరోజ అధ్యక్షతన నేషనల్ మొబైల్ మానిటరింగ్ అటెండెన్స్ గురించి ట్రైనింగ్ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ సరోజ , ఏపీఓ రాయికింది సురేష్, టెక్నికల్ అసిస్టెంట్లు సురేష్ హారిక, శిరీష, కంప్యూటర్ ఆపరేటర్ పవన్ ఫీల్డ్ అసిస్టెంట్లు మరియు మేట్స్ పాల్గొన్నారు

## రోడ్డు భద్రత అవగాహన మహోత్సవాలు

**పెన్ పహాడ్ ఏప్రిల్ 13,మన సాక్షి:**



మండల పరిధిలోని వివిధ గ్రామాలలో ఎస్సై కస్తాల గోపికృష్ణ ఆధ్వర్యంలో వివిధ గ్రామాల పోలీస్ గ్రామ పోలీసు అధికారులు చే రోడ్డు భద్రత అవగాహన మహోత్సవం కమిటీలు ఏర్పాటు చేయడం జరిగినది అన్నారు. ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా మన రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'అరైవ్ అలైవ్' అవగాహన రోడ్డు భద్రత వారోత్సవాలు. నిర్వహించడం జరిగింది . అలాగే గ్రామస్థాయి రోడ్డు భద్రత కమిటీ ఏర్పాటు చేసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆబ్కారి ఎక్సైజ్ పోలీసు శాఖలతో పాటు వివిధ గ్రామాల సర్పంచులు , పంచాయతీ కార్యదర్శులు, అంగన్వాడీ టీచర్స్ ఆశా వర్కర్లు, వివిధ గ్రామాల గ్రామ పాలకమండలి వారు మాట్లాడుతూ రోడ్డు భద్రత అనేది కేవలం ప్రభుత్వ విధానం మాత్రమే కాదు, ప్రతి పౌరుడి ప్రాణాలను కాపాడే సామూహిక బాధ్యత అన్నారు దేశంలో అనారోగ్యం కంటే రోడ్డు ప్రమాదాల వల్లే ఎక్కువ మంది ప్రాణాలు కోల్పోవడం అత్యంత బాధాకరం అనీ గణాంకాల ప్రకారం తెలంగాణలో రోజుకు సగటున 18 నుండి 20 మంది ప్రమాదాల్లో మరణిస్తున్నారు, అందులో 60 శాతం మంది యువతే ఉండటం దురదృష్టకరం అన్నారు, గోల్డెన్ అవర్: ప్రమాదం జరిగిన
మొదటి గంటలో బాధితులను ఆదుకోవడంపై ప్రజలకు ప్రత్యేక అవగాహన కల్పించాలి అన్నారు..ఇట్టి కార్యక్రమానికి గ్రామ సర్పంచ్. వార్డు సభ్యులు, పంచాయితీ కార్యదర్శి,అంగన్వాడి టీచర్, ఏఎన్ఎం లు ఆశా వర్కర్, గ్రామ ప్రజలు యువత పాల్గొనరు..

## ఇంటర్ లో జిల్లా టాపర్ గా శివాని..!

**దామరచర్ల,ఏప్రిల్ 13,మన సాక్షి:**



ఇంటర్మీడియట్ పరీక్షా ఫలితాలలో దామరచర్ల మండల కేంద్రానికి చెందిన నకిరేకంటి శివాని జిల్లా టాపర్ గా నిలిచారు. మొదటి సంవత్సరం ఎంపిసి లో 470 మార్కులకు గాను 467 మార్కులు సాధించారు. శివాని గత సంవత్సరం పది పరీక్షలలో 550 మార్కులు సాధించి మండల టాపర్ గా నిలిచారు.ప్రస్తుతం శివాని నల్గొండ గౌతమి జూనియర్ కాలేజీలో ఇంటర్ చదువుతున్నది.ఈ సందర్భంగా ఆమెను కాలేజీ యాజమాన్యం తోపాటు ఆర్యవైశ్య నాయకులు ,గ్రామస్తులు అభినందించారు.

Edited, Printed, Published and Owned by MALLE NAGI REDDY Printed at LAXMI PUBLICATIONS H.No. 28-891/9, Journalist Colony, Chinthapally X Road, Miryalagda, Dist: Nalgonda-508207, Telangana.and Published at H.no.. 28 - 891/9, Chinthapally Bypass X Road, Miryalagda, Dist: Nalgonda-508207, Telangana."Editor: MALLE NAGI REDDY. RNI NO. TELTEL/2022/83470. Cell: 9666924232. gmail Id: manasakshi.in@gmail.com.